


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 88 | మంగళవారం 29 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 88 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 TUESDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

# గేమ్ చేంజర్ డీల్..

## భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం



న్యూఢిల్లీ : భారత నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఇరు దేశాల మధ్య సోమవారం మెగా ఒప్పందం కుదిరింది. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె. స్వామినాథన్ కూడా పాల్గొన్నారు. ప్రభుత్వం-ప్రభుత్వం మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, భారత నౌకాదళానికి 22 సింగిల్ సీట్ రఫేల్-ఎం జెట్స్, నాలుగు ట్విన్ సీట్ శిక్షణ విమానాలు అందనున్నాయి. ఈ యుద్ధ విమానాలు ప్రధానంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ పై నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. కొద్ది రోజుల క్రితమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది.ఒప్పందంలో భాగంగా విమానాలతో పాటు కొన్ని రకాల ఆయుధాలు, సిమ్యులేటర్లు, సిబ్బందికి శిక్షణ, ఐదేళ్ల పాటు పనితీరు ఆధారిత లాజిస్టిక్స్ సహకారం కూడా ఫ్రాన్స్ అందించనుంది. ఒప్పందం విలువలో ప్రాథమికంగా 15 శాతం మొత్తాన్ని భారత్ చెల్లించనుంది. మొత్తం 26 విమానాల డెలివరీ ప్రక్రియ 37 నెలల నుంచి 65 నెలల మధ్య పూర్తవుతుందని, 2031 నాటికి అన్ని జెట్స్ నౌకాదళానికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.సముద్ర లక్ష్యాలపై దాడులు, వాయు రక్షణ, నిఘా వంటి బహుళ ప్రయోజనకరమైన ఈ 4.5వ తరం రఫేల్ యుద్ధ విమానాలు అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాయి. ఈ జెట్స్‌లో 70 కిలోమీటర్ల పరిధి గల ఎక్సోసెట్ ఏఎం39 యాంటీ-షిప్ మిస్సైళ్లు, 300 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్కాల్ప్ గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, 120-150 కిలోమీటర్ల పరిధిలో శత్రు విమానాలను ఎదుర్కోగల అత్యాధునిక మెటియోర్ ఎయిర్ టు ఎయిర్ క్షిపణులను కూడా అమర్చనున్నారు.2022లో నౌకాదళం నిర్వహించిన విస్తృత స్థాయి పరీక్షల్లో అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్ కన్నా ఫ్రెంచ్ రఫేల్-ఎం మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇప్పటికే భారత వైమానిక దళం 36 రఫేల్ జెట్స్‌ను వినియోగిస్తుండటంతో లాజిస్టిక్స్, విడిభాగాలు, నిర్వహణలో సౌలభ్యం కూడా రఫేల్-ఎం ఎంపికకు కలిసొచ్చింది.ప్రస్తుతం నౌకాదళం వద్ద రష్యా నుంచి 2009 తర్వాత కొనుగోలు చేసిన 45 మిగ్-29కె యుద్ధ విమానాల్లో సుమారు 40 మాత్రమే ఉన్నాయి. ఇవి ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి పనిచేస్తున్నాయి. అయితే, మిగ్-29కె విమానాలు తరచూ నిర్వహణ సమస్యలు, సేవల లభ్యత లోపాలతో ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపు, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ట్విన్ ఇంజిన్ డెక్ బేస్డ్ ఫైటర్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో దశాబ్దం పట్టే అవకాశం ఉండటంతో, మధ్యంతర చర్యగా ఈ 26 రఫేల్-ఎం జెట్స్ కొనుగోలు చేయాలని నౌకాదళం నిర్ణయించింది. ఈ కొత్త యుద్ధ విమానాల చేరికతో హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళ పటిష్టత మరింత పెరగనుంది.

# ఉద్యోగంతోనే సంతృప్తి చెందొద్దు...

# సంస్థలను స్థాపించే స్థాయికి ఎదగండి: సీఎం చంద్రబాబు

## అమరావతి విట్ వర్సిటీ 'వి లాంచ్‌పాడ్ 2025'లో సీఎం చంద్రబాబు

## యువత ఉద్యోగాలు ఇవ్వాలి, సంస్థలు స్థాపించాలి: సీఎం

## విట్ అధినేత విశ్వనాథన్‌ను, వర్సిటీ విజయాలను ప్రశంసించిన సీఎం



అమరావతి: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారు ఉద్యోగాలు పొందే స్థాయిలోనే ఆగిపోకుండా, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే సంస్థల స్థాపకులుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీలో జరిగిన 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్‌పో' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన మహాత్మాగాంధీ, వి.వి. గిరి, దుర్గాబాయి దేశ్‌ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేంద్రంగా మారనుందని స్పష్టం చేశారు. ఎంతో కీలకమైన రాజధాని నిర్మాణ పనులు మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు.విట్ అధినేత జి. విశ్వనాథన్‌తో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. సాధారణ వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించి, రాజకీయాల్లో (పార్లమెంటు సభ్యునిగా), విద్యా రంగంలో అసాధారణ విజయాలు సాధించారంటూ విశ్వనాథన్‌ను ఆయన అభినందించారు. 2014 ఎన్నికల ఫలితాలు రాకముందే విశ్వనాథన్ తనను కలిసి అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారని, తాను వెంటనే 100 ఎకరాలు కేటాయించానని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని భూములు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. రాబోయే ఏడేళ్లలో విట్ అమరావతిలో విద్యార్థుల సంఖ్య 50 వేలకు చేరాలని ఆకాంక్షించారు. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్ మెంట్స్ ఉండటం, ప్రపంచంలోని మేటి 100 విశ్వవిద్యాలయాల్లో విట్‌కు స్థానం దక్కడం గర్వకారణమని చంద్ర బాబు కొనియాడారు. విట్ విద్యాసంస్థలన్నింటిలో అమరావతి క్యాంపస్ అగ్రస్థానంలో నిలవాలని తాను కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని, సృజనాత్మక ఆవిష్కరణలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

# భారత్ ప్రతీకార చర్యల భయం.. పీవోకేలో ఉగ్రవాదులను తరలిస్తున్న పాకిస్థాన్ సైన్యం!




న్యూఢిల్లీ : భారత్‌తో ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ కీలక చర్యలు చేపట్టినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని పలు ఉగ్రవాద శిబిరాలను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇటీవల భారత్‌లో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో, భారత్ నుంచి ప్రతీకార చర్యలు ఉండవచ్చనే భయంతోనే పాక్ ఈ చర్యలు తీసుకుంటోందని భావిస్తున్నారు.నిఘా వర్గాల కథనం ప్రకారం, పీవోకేలోని కెల్, సర్ది, దుద్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి కీలక ప్రాంతాల్లోని లాంచ్‌ప్యాడ్‌ల నుంచి ఉగ్రవాదులను పాక్ సైన్యం హుటాహుటిన తరలిస్తోంది. వీరిని సమీపంలోని ఆర్మీ షెల్టర్లు, సైనిక బంకర్లకు తరలిస్తోంది. భారత్‌లోకి చొరబడే ముందు ఉగ్రవాదులకు ఈ లాంచ్‌ప్యాడ్‌లే ప్రధాన స్థావరాలుగా పనిచేస్తాయి. ఈ శిబిరాల్లో సుమారు 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా భారత్‌లోకి చొరబడేందుకు సిద్ధంగా ఉన్నారని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.భారత భద్రతా సంస్థలు పీవోకేలోని పలు క్రియాశీలక ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించాయని, వాటిపై నిఘా పెంచాయని పాకిస్థాన్ భావిస్తోందని సమాచారం. ఈ నేపథ్యంలోనే, ముందు జాగ్రత్త చర్యగా పాక్ సైన్యం ఈ స్థావరాలను ఖాళీ చేయించి, ఉగ్రవాదులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ, అన్నామలై, స్మృతి ఇరానీ?



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి నామినేషన్ల దాఖలు గడువు సమీపిస్తోంది. అభ్యర్థి ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఈ ఖాళీకి మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. అధికార ఎన్డీయే కూటమి తరపున అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.ఈ స్థానం బీజేపీ కోటా కింద భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తూ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేరును ఈ రాజ్యసభ స్థానానికి చంద్రబాబు సిఫార్సు చేసినట్లు సమాచారం.ఈ స్థానం కోసం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు కూటమి తరపున ఎవరు నామినేషన్ దాఖలు చేస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ రాజ్యసభ స్థానానికి రెండేళ్ల పదవీకాలం ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

# కేరళ ముఖ్యమంత్రి కార్యాలయానికి బాంబు బెదిరింపు



న్యూఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు సచివాలయానికి నేడు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అటు, కొచ్చి ఎయిర్‌పోర్టుకు సైతం ఇదే మాదిరి బెదిరింపులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో బాంబ్ స్క్వాడ్, పోలీస్ బృందాలు ఆయా ప్రదేశాలకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గడిచిన రెండు వారాలుగా కేరళలోని ప్రభుత్వ కార్యాలయాలకు వరుసగా బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇలా రెండు వారాల్లో ఏకంగా 12 బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కేరళ హైకోర్టు సహా జిల్లా కలెక్టరేట్‌లు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. నిన్న తిరువనంతపురం విమానాశ్రయంతో పాటు నగరంలోని పలు ప్రముఖ హోటళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు తెలిపారు. దాంతో అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్‌లు ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అయితే, ఎటువంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. దాంతో అవి నకిలీ బెదిరింపు కాల్స్‌గా గుర్తించామని పేర్కొన్నారు. ఇక, మే 2న రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నకిలీ కాల్స్ పై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి ఊరట



అమరావతి: వైసీపీ హయాంలో చోటుచేసుకున్న లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి స్వల్ప ఊరట లభించింది. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కొనసాగుతుందని తెలిపింది. సుప్రీంకోర్టులో ఈరోజు ఏపీ సీఐడీ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో ఆ కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మిథున్ రెడ్డి తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# హామీ నిలబెట్టుకున్నాం

## చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని మత్స్యకారు లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందిం చింది. సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే ఆర్థిక భృతిని రెట్టింపు చేస్తున్నట్లు ప్రకటిం చింది. ఈ నిర్ణయం పట్ల రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశా రు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కున్నామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గతంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 10,000 భృతిగా అందేది. తాజాగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ మొత్తాన్ని రూ. 20,000కు పెంచినట్లు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీని కార్యరూపం దాల్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు."మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. వేట నిషేధ భృతిని రెట్టింపు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నేతృత్వ ంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పెంచిన భృతి మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పెంపుదల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,29,178 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరు తుందని, ఇందు కో సం ప్రభుత్వం రూ. 259 కోట్లను కేటాయి ంచిందని వెల్లడిం చారు. మత్స్యకారుల వలసలను తగ్గించి, స్థానికం గానే వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకు ంటుందని పవన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు సుదీర్ఘమైన సముద్ర తీరం ఉందని, ఈ తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తన ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఎడిటోరియల్

## నవీన పర్షియన్ భావయోధుడు

పర్యావరణ సంక్షోభం విసురుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కోవాలనే విషయమై అనేక పుస్తకాలు వెలువడుతున్నాయి. అయితే ఈ కాలమ్‌లో నేను యాభై ఏళ్ల క్రితం ప్రచురితమైన ఒక పుస్తకం గురించి ప్రస్తావించదలుచుకున్నాను. ఇందులోని అంశాలు, ఆ పుస్తకం ప్రచురితమైన కాలానికి ఎంత ఉపయుక్తమైనవో, ఇప్పుడూ అంతే ప్రాసంగికతను కలిగివున్నాయి. పురాతన పర్షియన్ సంస్కృతీ విభవానికి వారసుడు అయిన సయ్యద్ హుస్సేన్ నస్ర్ (జననం 1933) రాసిన పుస్తకమది. 'మ్యాన్ అండ్ నేచర్: ది స్పిరిచ్యుయల్ క్రైసిస్ ఆఫ్ మోడ్రన్ మ్యాన్' అనేది ఆ పుస్తకం శీర్షిక. ఈ సుప్రసిద్ధ పుస్తకం రచనాకాలంలో నస్ర్, టెహ్రాన్ విశ్వ విద్యాలయంలో తత్వ శాస్త్ర ఆచార్యుడుగా ఉన్నారు. 90 ఏళ్ల నస్ర్ చాలా ఆసక్తిదాయకమైన, మేధో సంపన్న జీవితాన్ని గడిపారు. ఇరాన్‌లో ఒక పండిత కుటుంబంలో జన్మించిన నస్ర్ అమెరికాలోని మెస్సాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. 1958లో స్వదేశానికి తిరిగి వెళ్లారు. అమెరికా విశ్వవిద్యాలయాలలో ఆచార్యత్వం వహించడానికి వచ్చిన అవకాశాలను నిరాకరించి స్వదేశంలో బోధనకు ఆయన ప్రాధాన్యమిచ్చారు. తన ఆచార్యత్వంలో ఎంతో మంది యువ మేధావులకు మార్గదర్శకత్వం వహించారు.'మ్యాన్ అండ్ నేచర్'లో నస్ర్ ఇలా పేర్కొన్నారు: ' పర్యావరణ విధ్వంసం పట్ల పాశ్చాత్య ప్రజల అవగాహన పెరుగుతోంది. అయితే ఇదే ప్రజలు మరింత 'అభివృద్ధి'ని సాధించాల్సిన ఆవశ్యకత గురించి గట్టిగా మాట్లాడుతున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రకృతిపై ఎటువంటి మినహాయింపులు లేని ఆధిపత్యాన్ని సాధించడం ద్వారా, మనిషి%-% ప్రకృతి మధ్య సమతౌల్యత విధ్వంసంతో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించుకోవాలని అంటున్నారు! సమస్య మూలాలను కొద్దిమంది మాత్రమే తరచి చూస్తున్నారు'.1966 వేసవిలో షికాగో విశ్వవిద్యాలయంలో నస్ర్ వెలువరించిన ఉపన్యాసాల సంపుటే 'మ్యాన్ అండ్ నేచర్'. పాశ్చాత్య, ముఖ్యంగా అమెరికా ప్రజలను దృష్టిలో పెట్టుకుని వెలువరించిన ఉపన్యాసాలవి. అయితే పాశ్చాత్య దేశాల అభివృద్ధి నమూనాలను మనమూ అత్యుత్సాహంతో అనుసరిస్తున్నందున నస్ర్ హెచ్చరికలు మనకూ వర్తిస్తాయి. పర్యావరణ సంక్షోభ మూలాలు ఆధునిక మానవు?ని భావ ప్రపంచంలో ఉన్నాయని ఈ ఇరానియన్ విజ్ఞుడు అభిప్రాయపడ్డారు. ప్రకృతిపై సాధించిన విజయాలు మనిషిని అహంకార పూరితుడిని చేశాయని, ప్రకృతి తనకు మనుగడ ప్రసాదించిందనే సత్యాన్ని విస్మరించాడని నస్ర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రకృతిపై ఆధిపత్యమే' మితిమీరిన జనాభా పెరుగుదలకు, నగరాల నరకానికి, సమస్త సహజ వనరుల దోపిడీకి, ప్రాకృతిక శోభను చిదిమివేయడానికి కారణమయిందని నస్ర్ విపులీకరించారు.మానవుడి శక్తి సామర్థ్యాలు అపరిమితమైనవని, అతడికి అసాధ్యమైనవి ఏవీ లేదనే తప్పుడు భావనకు ఆర్థిక శాస్త్రమే కారణమని నస్ర్ తప్పుపట్టారు. మనిషిని కేవలం అతడి భౌతిక అవసరాల పరంగా మాత్రమే పరిగణించడం వల్లే ఆర్థిక శాస్త్రం ఆ తప్పుడు భావనను సృష్టించిందని ఆయన అన్నారు. నైతిక, ఆధ్యాత్మిక సంయమన భావన నుంచి మనిషిని విడదీయడంలో ఆధునిక విజ్ఞానశాస్త్రం, ఆర్థిక శాస్త్రం అన్నిటి కంటే ముందున్నాయని ఆయన అన్నారు. మన భౌతిక అవసరాలను తీర్చుకోవడానికే ప్రకృతి ఉన్నదని, దాని శ్రేయస్సు పట్ల ఎటువంటి బాధ్యత లేకుండా లబ్ధి పొందేందుకు మానవ సమాజాలను అవి ప్రోత్సహించాయని ఆయన అన్నారు. ప్రస్తుత పర్యావరణ సంక్షోభం నుంచి బయటపడేందుకు ప్రకృతితో సహజీవనం నెరపడాన్ని మనం సరికొత్తగా నేర్చుకోవాలని ఆయన ఉద్బోధించారు. ప్రకృతికొక పవిత్రత ఉన్నదని, దానిని గుర్తించి గౌరవించి తీరాలని నస్ర్ స్పష్టం చేశారు.'మ్యాన్ అండ్ నేచర్' తొలుత 1968లో ప్రచురితమయింది. నస్ర్ అప్పటికి ఇంకా టెహ్రాన్‌లోనే నివశిస్తున్నారు పదేళ్ల అనంతరం ఇస్లామిక్ మత ఛాందసవాదుల అఘాయిత్యాల కారణంగా ప్రవాసంలోకి వెళ్లడం ఆయనకి అనివార్యమైపోయింది. అమెరికాలో నస్ర్ తన జీవితాన్ని పునర్నిర్మించుకున్నారు. వివిధ విషయాలపై పలు పుస్తకాలు వెలువరించిన అనంతరం మళ్లీ 'మాన్ అండ్ నేచర్'లోని అంశాలపై శ్రద్ధ చూపడం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన 1996లో 'రెలిజియన్ అండ్ ది ఆర్డర్ ఆఫ్ నేచర్' అన్న పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఆధునిక పాశ్చాత్య ప్రపంచంలో మత ప్రమేయం లేని మానవతావాద ప్రాదుర్భావం, ప్రాపంచిక మానవుని సర్వాధిపత్యం మానవాళి పురోగమనం, ప్రాకృతిక జగత్తు రెండిటికీ సంక్లిష్ట, సమస్యాత్మక పర్యవసానాలను సృష్టించిందనే సునిశ్చిత అభిప్రాయాన్ని ఈ పుస్తకంలో నస్ర్ వ్యక్తం చేశారు. ఎందుకీ పరిస్థితి ఏర్పడిందో కూడా ఆయన వివరించారు. ప్రకృతి, ప్రాకృతికశక్తులపై మానవుడు సాధించిన నియంత్రణకు మతపరమైన సంయమనం ఇంకెంత మాత్రం లేకపోవడమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతిని ఒక పవిత్ర అస్తిత్వంగా పరిగణించే దృక్పథాన్ని నవీన మానవుడు విడనాడడంతో ప్రకృతి నుంచి ఆధునిక సమాజాలు పరాయీకరణ పొందాయని ఆయన పేర్కొన్నారు. జీవ చైతన్యానికి మూలాధారంగా కాక, కేవలం భౌతిక అవసరాలకు ఉపయోగించుకొనే ఒక ప్రాణరహిత పదార్థంగా మాత్రమే ప్రకృతిని మనిషి పరిగణించసాగాడని, పర్యవసానంగానే ఇప్పుడు మనుగడ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడని నస్ర్ విశ్లేషించారు.ప్రస్తుత పర్యావరణ సంక్షోభాన్ని అధిగమించేందుకు విభిన్న మతాలు చేయగల సహాయాన్ని 'రెలిజియన్ అండ్ ది ఆర్డర్ ఆఫ్ నేచర్'లో నస్ర్ నిశితంగా సమీక్షించారు. 'ప్రకృతి పవిత్రతను గౌరవించే ఉమ్మడి దృష్టికోణం ప్రాతిపదికన విచక్షణారహిత విధ్వంస హేల నుంచి ధరిత్రిని సంరక్షించేందుకు సకల మతాలు సంయుక్తంగా పూనుకోవడం ద్వారా తమను తాము పరస్పరం సమున్నతపరచుకునే శుభ పరిస్థితి ప్రభవించగలదనే' ఆశాభావాన్ని నస్ర్ ఆ పుస్తకంలో వ్యక్తం చేశారు. ఈ దృక్కోణం, అధునాతన సాంకేతికతా ప్రావీణ్యాల ఆశావహ దృక్పథానికి విరుద్ధమైనది. సౌర శక్తి, పవన విద్యుత్తు, హైడ్రోజన్ మొదలైన సరికొత్త ఇంధన వనరుల అభివృద్ధి, శిలాజ ఇంధనాలతో కాకుండా విద్యుత్ బ్యాటరీలతో నడిచే ఆటోమొబైల్స్‌ను ఉపయోగించుకోవడం, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, జియో%-%ఇంజనీరింగ్ మొదలైన వినూత్న వైజ్ఞానిక, సాంకేతిక ప్రక్రియలతో పర్యావరణ సంక్షోభాన్ని అధిగమించవచ్చని ఈ నవీనులు విశ్వసిస్తున్నారు 'ప్రపంచ ప్రాబల్య ఆర్థిక వ్యవస్థ (పెట్టుబడిదారీ విధానం అని చదువుకోండి) వాతావరణ మార్పు వైపరీత్యాలను నివారించి, మానవ ప్రగతి రథం అప్రతిహతంగా సాగిపోయేందుకు తప్పక దోహదం చేస్తుందనే' నిండు విశ్వాసాన్ని ఇటీవల ప్రచురితమైన 'క్లైమేట్ కేపిటలిజం' అనే పుస్తకంలో ప్రపంచ అగ్రగామి టెక్ కుబేరులు వ్యక్తం చేశారు. ఇందుకు భిన్నంగా హానికర సాంకేతికతలు కాకుండా చెడ్డ భావాలు, పనికిమాలిన ఆలోచనలే పర్యావరణ సంక్షోభానికి మూల కారణమని ప్రొఫెసర్ నస్ర్ అభిప్రాయపడ్డారు. 'మానవాళి ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంకట పరిస్థితులు చెడ్డ ఇంజినీరింగ్ వల్ల ఉత్పన్నమైనవి కానేకాదని, ప్రాకృతిక జగత్తుపట్ల వివేకశీల దృక్పథం కొరవడడమే అందుకు అసలు కారణమని' ఆయన పేర్కొన్నారు. ఈ రెండు దృక్కోణాలు పాక్షికమైనవే అయినా వాటిని నేను కొంతవరకు సమర్థిస్తాను. పునరుద్ధరణీయ ఇంధన రంగంలో నవ కల్పనలను స్వాగతించాల్సి ఉన్నది. అలాగే ప్రకృతి పట్ల మరింత శ్రద్ధాపూర్వక దృక్పథాన్ని అవలంభించడం కూడా చాలా ముఖ్యం.సహజ వనరులను అపారంగా హరిస్తున్న తమ విలాస జీవనశైలిని విడనాడకుండా వాతావరణ మార్పు విషమ పర్యవసానాలను అరికట్టగలమని ప్రపంచ కోటీశ్వరులు భావిస్తున్నారు. వర్తమాన ప్రపంచంలో మతం మానవుల మధ్య మైత్రీ భావానికి కాకుండా అనైక్యతలకు కారణమవుతున్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. ఈ ధరిత్రిపై నడయాడిన నిర్దిష్ట వ్యక్తులు తమ ధార్మిక విశ్వాసాల ప్రేరణతోనే హింస, యుద్ధాన్ని నివారించి సమష్టి శ్రేయస్సుకు తోడ్పడ్డారు. బుద్ధుడు, సెయింట్ ఫ్రాన్సిస్, మహాత్మా గాంధీ తమ మత ధర్మాల ఆలంబనతో పర్యావరణ హితకరమైన నైతిక జీవన సూత్రాలను సుప్రతిష్ఠితం చేశారు. అదే సమయంలో వ్యక్తుల మధ్య, సమాజాల మధ్య సహానుభూతిని పెంపొందించారు. నస్ర్ సైతం సాంకేతిక ప్రజ్ఞాపాటవాలు మరింత సమున్నత సంతోషప్రద జీవనశైలిని సమకూర్చగలవనేది తప్పుడు విశ్వాసం మాత్రమేనని అన్నారు. మనలో ఆధ్యాత్మిక మార్పు

# మోడీ పర్యటన నేపథ్యంలో మంత్రి గొట్టిపాటికి కీలక బాధ్యతలు

**-మంగళగిరి మీదగా వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్ల బాధ్యతను మంత్రి గొట్టిపాటికి అప్పగింత**

**-మంగళగిరి పార్టీ ఆఫీసులో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి సమావేశం**



రాయల్ జర్నలిజం,మంగళగిరి, ఏప్రిల్ 28 : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లపై బిజెపి, జనసేన నాయకులతో కలిసి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గం మీదగా సభకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత ను తెలుగుదేశం అధిష్టానం మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అప్పగించింది. ఈ నేపథ్యంలో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణతో పాటు జనసేన, బీజేపీ నాయకులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి.. నినాదంతో ప్రతీ కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు వచ్చేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గత 5 ఏళ్లు పడిన కష్టాన్ని ప్రజలు గుర్తు చేసుకని కసిగా అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి తరలి



రావాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఒక్క అవకాశం అంటూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సీనియర్ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చితే... జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ చర్యలతో తెలుగువారి పరువును ప్రపంచ స్థాయిలో తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక సంక్షోభాలు ఉన్నా సరే వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా సమపాళ్లలో ముందుకు తీసుకు వెళ్తున్న నాయకత్వదక్షత కేవలం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైయస్ జగన్ హయాంలో స్కీముల పేరుతో పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని పోయి స్కాంలుగా మిగిలాయని ఎద్దేవా చేశారు.

# పాకిస్థానీయులకు ఆశ్రయం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**పాకిస్థానీయులు తక్షణం భారతదేశం విడిచి వెళ్ళాలి: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

రాయల్ జర్నలిజం,బాపట్ల ఏప్రిల్ 28 : బాపట్ల జిల్లాలో ఎవరైనా పాకిస్థానీయులు నివాసం ఉంటుంటే తక్షణం దేశం వదిలి వెళ్లాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి ఘటన వలన భారత్ పాక్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో, భారతీయ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ జాతీయుల వీసా లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున పాకిస్తాన్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాలను జారీ చేసినారు. అధికారికంగా ప్రస్తుతం బాపట్ల జిల్లాలో పాకిస్తానీలు అధికారికంగా ఎవరు లేరని ఎవరైనా అక్రమంగా ఉన్నట్లయితే వెంటనే దేశం వదిలి వెళ్లాలని ఎస్పి తెలిపారు. లేనియెడల వీసా నిబంధనలు ఇతర చట్ట ఉల్లంఘనల కింద కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ కోణాలలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ వర్గాలు ఆరా తీస్తున్నాయన్నారు. తక్షణ



వీసాలు, వ్యాపారం, సినిమా, జర్నలిజం, రవాణా, సమావేశాలు, పర్వతారోహణ, విద్యార్థి, సందర్శన(విజిటర్స్), బృంద పర్యటనల ు(గ్రూప్ టూరిస్ట్), యాత్రిక(పిలిగ్రిమ్స్), పాకిస్తాన్ దేశీ యాత్రిక బృంద వీసాలు వంటి వాటిపై ఎవరైనా జిల్లాలో ఉంటే తక్షణం దేశం విడిచి వెళ్లాలని ఎస్పీ తెలిపారు. పాకిస్తాన్ వీసాలతో ఎవరైనా అక్రమంగా నివసిస్తుంటే అట్టివారిపైన, అటువంటి వారికి ఆశ్రయం ఇచ్చిన వారిపైనా చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ తీసుకుని చర్యలకు ప్రజలు సహకరిం చాలని ఎస్పి తెలిపారు. ఎవరైనా పాకిస్తానీయులు ఉన్నట్లు తెలిస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు.

# బీసీ కులగణన రక్షణ చట్టం రిజర్వేషన్ కల్పించాలి




రాయల్ జర్నలిజం,బాపట్ల ఏప్రిల్ 28 : బీసీల సమస్యల పరిష్కారం పై పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం బాపట్ల విశ్వశాంతి ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులగణన, రక్షణ చట్టం, రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ విజయవాడలో ఆదివారం జరిగిన ర్యాలీ ని పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, యువజన అధ్యక్షుడు కుమ్మరి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు తదితరుల నాయకులను అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీసీల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధిగా పనిచేస్తామన్న కూటమి ప్రభుత్వం ఆచరణలో చేయకపోవడం బాధాకరమన్నారు. బీసీల సమస్యలు, అభ్యర్థనలు ఆయా సంఘాల ద్వారా కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు వినతులు స్వీకరించకపోవడం బాధాకరమన్నారు. ఇదే పోకడ పోతే భవిష్యత్తులో తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. బీసీలను విస్మరించమని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఇచ్చిన హామీలను మరవరాదని విజ్ఞప్తి చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య మాట్లాడుతూ త్వరలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు తమ సమస్యలు వినతి పత్రాలను అందజేయడానికి ప్రణాళిక రూపొందించమన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. బీసీ గర్జన కూడా ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శులు మారం రవికుమార్ ఎన్ ఎస్ పి రాజు, యువజన నాయకులు కంకణాల రాంబాబు, ప్రత్తిపాటి సాయికుమార్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో కదంతొక్కిన కోకో రైతులు..

- ఉద్యాన శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ముట్టడించిన కోకో రైతులు..కోకో గింజలు ధరలు తగ్గించి వేయడంతో కోకో రైతులు ఆగ్రహం..
- కోకో గింజలు,కోకో కాయలతో కోకో రైతుల చలో గుంటూరు ధర్నా.. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర చెల్లించాలి..
- వ్యవసాయ శాఖ మంత్రి హామీ ప్రకారం కోకో గింజల ధరల ఒప్పంద నిర్ణయ ప్రకటన చేయాలి.
- కోకో గింజలు ధరలు రోజురోజుకి తగ్గించి వేస్తూ కోకో రైతులను మోసగిస్తున్న కంపెనీల మోసాలను అరికట్టాలి.
- విదేశీ కోకో గింజల దిగుమతులు నిలుపుదల చేయాలి..ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్..





రాయల్ జర్నలిజం,గుంటూరు(ఏప్రిల్ 28):
కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరు ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం ముందు కోకో రైతులు కదం తొక్కారు. కోకో గింజలు, కోకో కాయలతో సోమవారం కోకో రైతుల చలో గుంటూరు "ధర్నా" నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి హామీ ప్రకారం ధరల ఒప్పంద ప్రకటన చేయకపోవడంతో ఆగ్రహించిన కోకో రైతులు ఉద్యాన శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యలు శరణ్యం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ముందుగా చుట్టుగుంట సర్కిల్ వద్ద జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్ గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, బోళ్ల వెంకట సుబ్బారావు, ఉప్పుగంటి భాస్కరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గుది బండి వీరారెడ్డి,ఉప్పల కాశీ, కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్ మాట్లాడారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీలు రోజు రోజుకీ ధర తగ్గించి వేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీల మోసాలతో నష్టపోతూ తీవ్ర ఆందోళన,ఆవేదనకు గురవుతున్నారని చెప్పారు. ఈనెల 3న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో కోకో రైతుల సంఘం ప్రతినిధులు,కోకో రైతులు, ఉద్యాన శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు, కోకో గింజలు కొనుగోలు కంపెనీలతో రాష్ట్ర సచివాలయంలో సమావేశం జరిపారని గుర్తు చేశారు. కోకో రైతులకు న్యాయం జరుగుతుందని,వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈనెల 7న కోకో గింజల ధరల ఒప్పంద నిర్ణయ ప్రకటన వస్తుందని ఎదురు చూసామని,21 రోజులు గడిచినా ఇంతవరకు కోకో గింజల కొనుగోలు ధరల ఒప్పంద ప్రకటన చేయకపోవడంతో అన్యాయమని విమర్శించారు. కంపెనీల మోసాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోండలీజ్ కంపెనీ ప్రతినిధులు సీజన్, అన్ సీజన్ గింజలను 3:1 నిష్పత్తిలో కిలో కోకో గింజలకు రూ.550/- కొనుగోలు చేస్తామని మంత్రి సమక్షంలో చెప్పి అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం మోండలీజ్ కంపెనీ కిలో గింజలకు రూ. 50/- తగ్గించారని, మిగిలిన కంపెనీలు కూడా ధర తగ్గించి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు దగ్గర నుండి గింజలు కొనుగోలు చేయడం లేదని,కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.750/- లకు పైగా ధర ఉందిని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అంతర్జాతీయ మార్కెట్ ధర కల్పించకపోతే కోకో రైతులు మరింతగా నష్టపోతారని అన్నారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని,మార్కెట్ మాయాజాలంతో మోసం చేస్తున్నాయని, కంపెనీల మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర కల్పించి,



రైతులు వద్దనున్న కోకో గింజలు వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టి కోకో రైతులకు న్యాయం చేయాలని కోరారు. విదేశీ కోకో గింజల దిగుమతులు వెంటనే నిలుపుదల చేయాలని దేశీయంగా కోకో రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కోకో రైతుల పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. డిమాండ్స్:
1) అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర కల్పించాలి.
2) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం కోకో గింజల ధరల ఒప్పంద నిర్ణయ ప్రకటన చేయాలి.
3) రైతులు వద్దనున్న కోకో గింజలు కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలి.
4) కోకో గింజల కొనుగోలు కంపెనీలు ఒక్కో కంపెనీ ఒక్కో విధంగా ధర ఇస్తూ మార్కెట్ మాయాజాలంతో రైతులను మోసగిస్తూ నష్టపరచడాన్ని అరికట్టాలి.

అనంతరం ఉద్యాన శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉద్యాన శాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి కోకో రైతుల సంఘం ప్రతినిధులు, కోకో రైతులతో చర్చలు జరిపారు. వారం పది రోజుల్లో మరలా కంపెనీలతో సమావేశం నిర్వహించి ధరలు తగ్గకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కోకో రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర నాయకులు హరినాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర నాయకులు కోనేరు సతీష్ బాబు, పి.సుధాకర్, పి. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంచుమాటి అజయ్ కుమార్, ఏలూరు జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు తదితరులు మాట్లాడారు. చలో గుంటూరు కార్యక్రమానికి ఏలూరు,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కోకో రైతులు తరలివచ్చారు.

## జిల్లాలో ఇంతవరకు 12,380 మంది రైతుల నుంచి..

# 1.56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జిల్లాలో ఇంతవరకు 12,380 మంది రైతుల నుంచి ..
ఇంతవరకు రూ. 206.7 కోట్లు చెల్లింపు..
రభీధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి



(రాయల్ జర్నలిజం,ఏలూరు)ఏలూరు జిల్లాలో 2024-25 రభీ సీజన్ కు సంబంధించి 12,380 మంది రైతుల నుంచి 1,55,529 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో రబీధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. రైతుల నుంచి ఇంతవరకు 359.27 కోట్ల రూపాయల విలువైన ధాన్యం కొనుగోలు చేయగా అందులో ఇంతవరకు 206.71 కోట్ల రూపాయలను రైతుల యొక్క ఆధార్ అనుసంధానిత ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన 150.30 కోట్ల రూపాయలు జమచేయు ప్రక్రియలో ఉందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రారంభించిన 126 రైతు సేవాకేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ఏజెన్సీల ద్వారా ఎఫ్ఎ క్యూ నిబంధనల ప్రకారం విక్రయించుకుని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందవచ్చన్నారు. రైతుల యొక్క శ్రేయస్సు కొరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఇచ్చిన నివేదిక ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ఏజెన్సీల వద్ద గోనెసంచులు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధంచి రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్నా, ఫిర్యాదులు చేయుటకు జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08812-230448, 7702003584, 7569562076 నెంబర్లకు తెలియజేయవచ్చన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజరు పి.ఎస్.ఆర్. మూర్తి, డిఎస్ఓ ప్రతాప్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మే 3న జాబ్ మేళా

- పాల్గొననున్న 45 కంపెనీలు: 1302 మందికి ఉద్యోగాల కల్పన
- రూ.12,000 నుండి రూ.40,000 వరకు జీతం పొందే సువర్ణావకాశం
- నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు

(రాయల్ జర్నలిజం,నిడదవోలు)
నిడదవోలు నియోజకవర్గ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడం కోసం మే 3వ తేదీన ఎస్ వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాలో భాగంగా 1302 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. తద్వారా రూ.12,000 నుండి రూ.40,000 వరకు జీతం పొందవచ్చన్నారు. జాబ్ మేళాకు ఇసూజా, ఎల్ అండ్ టీ కన్ స్ట్రక్షన్, జీఎంఆర్ కార్గో, పానాసోనిక్,హెచ్ డీబీ ఫినాన్షియల్ సర్వీసెస్, అపోలో ఫార్మసీ, ఐసోన్ ఎక్స్ పీరియన్సెస్, స్మార్ట్ బ్రెయిన్స్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్, డీలేట్ కర్



కార్పొరేట్, సదర్ ల్యాండ్, సినర్జీన్, ఈఎస్ఏఎఫ్, స్పందన, ముత్తూట్ ఫైనాన్స్, పైసా బజార్, రీసొల్యూట్, ఇండస్, ఎంసీవీ, ఇండో ఎంఐఎం, పిల్కింగ్టన్,ఇన్ ఫిలూమ్, హెచ్ డీఎఫ్ సీ, బీఎస్ సీపీఎల్, జీఎల్ఆర్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ తదితర 45 కంపెనీల ప్రతినిధులు రానున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ పాసై మంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని 35 ఏళ్లలోపు ఆసక్తిగల నిరుద్యోగ యువతీయువకులు తమ బయోడెటా, విద్యార్హత, సర్టిఫికెట్లతో మే3వ తేదీన ఉదయం 9 గంటల నుండి నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# కులం పేరుతో దూషించిన వాళ్ళని శిక్షించాలి

రాష్ట్ర మాల మహానాడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సేవ నాగ జగన్ బాబురావు



రాయల్ జర్నలిజం, కైకలూరు)
కులం పేరు పెట్టి తిట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి అని ముదినేపల్లి రాష్ట్ర మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ముదినేపల్లి లో సోమవారం బాబురావు అన్నారు .ముదినేపల్లి మండలం పేరూరు గ్రామానికి చెందిన కారుమూరి మురళి అమ్మ వాళ్ళ గ్రామంలో ఏదో ఒక సమస్య గొడవలో బహిరంగంగా గ్రామస్తులు ,గ్రామ పెద్దల సమక్షంలో మా మాల కులం పేరు పెట్టి మాల నా కొడుకులు మాల ముండలు అంటరానివారని మా మనో భావాలు దెబ్బతినే విధంగా కులం పేరు పెట్టి తిట్టటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వారిపై ముదినేపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు పెడుతున్నామని మాల కులానికి ఎటువంటి సంబంధం లేకుండా బహిరంగంగా మా కులాన్ని దూషించటం వల్ల మా మనో భావాలు దెబ్బతిన్నవి కాబట్టి వారి మీద కేసు నమోదు చేసి ఎంక్వయిరీ చేసి మాకు న్యాయం చేయాలని పోలీస్ వారిని కోరినారు. న్యాయం జరగని పక్షంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ రావు కి, ఏలూరు ఎంపీ దృష్టికి మరియు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, డీజీపీ దృష్టికి కూడా తీసుకువెళతామని తెలియజేసినారు. మాలల మనోభావాన్ని దెబ్బ తినే విధంగా మాట్లాడిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని బాబురావు కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కు రాజేష్,భూపతి సునీత మరియు మాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఇన్‌స్టాలో పరిచయమై.. ఇన్‌స్టంట్‌గా దోచేసింది..చివరిలో సూపర్ ట్విస్ట్!




అమరావతి: సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకోవడం.. ప్రేమలో పడటం.. ఆ తర్వాత పెళ్లి చేసుకోవడం.. ఆ తర్వాత అమ్మాయిలు దొరికినంత దోచుకుని పారిపోవడం లాంటి ఘటనలు ఇటీవల చాలా చూశాం. అలాంటిదే మరో ఘటన కర్నాటకలో వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ యువతి ఇన్‌స్టంట్‌గా యువకుడి నుంచి పాతిక లక్షలు దోచేసింది. మోసపోయానని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించిన బాధితుడికి అక్కడ మరో షాక్ తగిలింది.వివరాల్లోకి వెళ్తేశా% కర్నాటకలోని గజేంద్రగఢకు చెందిన రాఘవేంద్ర రాథోడ్ అనే వ్యక్తికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువతితో పరిచయం ఏర్పడింది. కొన్నిరోజులు చాటింగ్ చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ నెంబర్లు మార్చుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులకు ఆ యువతి ఐ లవ్ యూ చెప్పింది.. పెళ్లి చేసుకుందామని కోరింది. దీంతో అతనూ ఓకే చెప్పాడు. ఇద్దరూ పీకల్లోతు ప్రేమలో మునిగిపోయారు. ఆ తర్వాత మెల్లగా అతని నుంచి డబ్బులు వసూలు చేయడం మొదలు పెట్టింది. పెళ్లి చేసుకోబోతున్నాం కదా అని అడిగినప్పుడల్లా నగదు బదిలీ చేస్తూ వచ్చాడు. దాదాపు రూ.25 లక్షల వరకూ రాబట్టిన యువతి అనంతరం ప్లేటు ఫిరాయించింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే అక్కడ వారు రూ.3 లక్షల రూపాయలు తీసుకొని తనను బెదిరించి పంపించారని ఆవేదన వ్యక్తం చేశాడు. నిందితురాలు రోణ ఠాణా ఇన్‌స్పెక్టర్ కి సన్నిహిత బంధువు అని బాధితుడు ఆరోపిస్తున్నాడు. చివరికి బాధితుడు ఆత్మహత్యకు యత్నించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రిలో బాధితుని ఫిర్యాదుతో గదగ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్షయ తృతీయకు ముందు భారీగా తగ్గిన బంగారం ధరలు..



అమరావతి : అక్షయ తృతీయకు ముందు బంగారం ధరల్లో డౌన్ ట్రెండ్ కొనసాగుతోంది.. గత నెల రోజులుగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న బంగారం ధరలు కాస్త ఊరటను ఇచ్చాయి. లక్షను టచ్ చేసి దాటిపోయిన బంగారం ధర గత రెండు రోజులుగా తగ్గుముఖం పడుతుంది. నేడు మరింతగా తగ్గి పసిడి ప్రియులకి భారీ ఊరట కలిగించింది. సోమవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి.. ఆల్‌టైమ్ హై లక్ష నుంచి నుంచి దాదాపు రూ.3,500 వరకు బంగారం ధర తగ్గింది. తాజాగా.. పది గ్రాముల బంగారంపై రూ.700 మేర ధర తగ్గింది. దేశియంగా 22 గ్రాముల బంగారం ధర రూ.89,400 లు ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.97530గా ఉంది. 22 క్యారెట్లపై రూ.620, 24 క్యారెట్లపై రూ.680 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.100 మేర తగ్గి రూ.1,01,800లుగా కొనసాగుతోంది.

లేటెస్ట్ బంగారం ధరలు ఇవే..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.89,400 లుగా ఉంది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.97వేల 530 రూపాయిలుగా ఉంది.మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.లక్షా 11 వేల 800 రూపాయిలుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.89,400 లుగా, 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.97వేల 530 రూపాయిలుగా ఉంది. కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.లక్షా 11 వేల 800 రూపాయిలుగా ఉంది.ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,550, 24 క్యారెట్ల ధర రూ.97680 లుగా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89400, 24 క్యారెట్ల ధర రూ.97530.చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89400, 24 క్యారెట్ల ధర రూ.97530 లుగా ఉంది.ఢిల్లీలో సిల్వర్ కేజీ ధర రూ.101,800 లు ఉండగా.. ముంబైలో రూ.101,800, చెన్నైలో రూ.1,11,800లుగా ఉంది.

# గొర్రెల మంద కాపలాకు వెళ్లిన కానిస్టేబుల్.. కత్తులతో దాడి చేసి 70 గొర్లను ఎత్తుకెళ్లిన దుండగులు

హైదరాబాద్: హయత్ నగర్ కోహెడలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గొర్రెల కాపలాకు వెళ్లిన నవీన్, అతని బావమరిదిపై దాడి చేసి 70 గొర్రెలను ఎత్తుకెళ్లారు. కుషాయిగూడ కానిస్టేబుల్ నవీన్‌ను దుండగులు కత్తులతో తీవ్రంగా గాయపరిచారు. పంట పొలంలో నిద్రిస్తున్న వారిపై పది మంది దాడి చేసి గొర్రెలను బొలెరోలో తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.హైదరాబాద్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ గ్రామంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గొర్రెల మందకు కాపలాగా వెళ్లిన నవీన్ అనే వ్యక్తితో పాటు అతని బావమరిదిపై దాడి చేశారు. దాదాపు 70 గొర్రెలను బొలెరో వాహనంలో ఎత్తుకెళ్లారు. కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్‌లో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. తండ్రి అనారోగ్యం కారణంగా గతరాత్రి నవీన్, అతని బావమరిది పంట పొలంలోని గొర్రెల మంద వద్ద నిద్రిస్తుండగా.. అర్ధరాత్రి పది మంది దుండగులు బొలెరోలో వచ్చి వారిపై దాడి చేశారు. కొంతమంది వారిని పట్టుకోగా.. మరికొందరు గొర్రెలను వాహనంలో నింపుకుని పారిపోయారు. అడ్డుకోబోయిన నవీన్‌ను కత్తులతో తీవ్రంగా గాయపరిచారు.



ఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు.. నవీన్‌ను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, ఇటీవల తెలంగాణలో ఇలాంటి ఘటనలు పలుచోట్ల చోటు చేసుకున్నాయి. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో కొందరు ముఠాలుగా ఏర్పడి పశువులు, మేకలు, గొర్రెలను ఎత్తుకెళ్తున్నారు. వారం రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక రైతు తన పొలంలో మేపుతున్న గేదెలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లాలో ఒక పౌల్ట్రీ ఫామ్‌లో చొరబడిన దొంగలు పెద్ద సంఖ్యలో కోళ్లను దొంగిలించారు. గత నెలలో మహబూబ్ నగర్ జిల్లాలో గొర్రెల కాపరులపై దాడి చేసి గొర్రెలను ఎత్తుకెళ్లిన ఘటనలో కొందరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. కోహెడలో జరిగిన ఈ ఘటన.. రాష్ట్రంలో పశువుల దొంగతనాలపై ఆందోళనలను కలిగిస్తోంది. పోలీసులు ఈ తరహా నేరాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.రైతులు కూడా తమ పశువుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండటం, సరైన కాపలా ఏర్పాటు చేసుకోవటం చేయాలి. చాలా మంది రైతులు తమ పశువులను, గొర్రెలను నిర్లక్ష్యంగా వదిలేయడం, సరైన కాపలా లేకపోవడం దొంగలకు కలిసి వస్తోంది. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం చాలా ముఖ్యం.

# తెలుగు నేలలో మరుగున ఉన్న త్రేతాయుగం నాటి క్షేత్రం అర్ధగిరి.. ఇక్కడ నీటిలో వ్యాధులను నయం చేసే గుణం..

అమరావతి :ఎక్కడ రామ నామ స్మరణ జరుగుతుందో అక్కడ హనుమంతుడు ఉండటని నమ్మకం. రామయ్య భక్తుడైన ఆంజనేయ స్వామికి పురాణాలతో ముడిపడిన పురాతన, ప్రశస్తమైన ఆలయాల్లో అర్ధగిరి ఆంజనేయుని ఆలయం మొదటి స్థానంలో ఉంది. ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రం కాణిపాకం వరసిద్ధి వినాయకుడు ఆలయానికి సుమారు 13 కి.మీ దూరంలో ఉంది. అరగొండ గ్రామంలో ఉన్న కొండపై అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయం ఉంది. ఈ పర్వతాన్ని సంజీవని పర్వతం అని కూడా స్థానికులు పిలుస్తారు. మనకు తెలియని మరుగున ఉన్న ఎన్నో ప్రముఖ క్షేత్రాల్లో ఒకటి అర్ధగిరి క్షేత్రం. ఎంతో చరిత్ర.. మహిమనిత్వమైన ఈ క్షేత్రం గురించి ఈ రోజు తెలుసుకుందాం..

పురాణం ప్రకారం ఆలయ చరిత్ర..అర్ధగిరి క్షేత్ర ఆవిర్భావం గురించి రామాయణగాథనే చరిత్రగా చెబుతున్నారు. త్రేతాయుగ కాలంలో సీతమ్మని రావణుడి చేర నుంచి విడిపించేందుకు రామ.. రావణుల మధ్య యుద్ధం జరుగుతున్న సమయంలో రావణుడి కుమారుడైన ఇంద్రజిత్తుతో యుద్ధం చేస్తూ ఇంద్రజిత్తు ఆయుధం తగిలి లక్ష్మణుడు మూర్ఛబోతాడు. లక్ష్మణుడు మేలుకోవాలంటే సంజీవిని అనే దివ్య ఔషధం కావాలని తెలిసి.. హనుమంతుడు జై శ్రీరామ్ అంటూ సంజీవిని తీసుకుని రావడానికి వాయువేగంతో ఆకాశంలోకి లంఘించాడు.

ఆదివారం ఇలాంటి పరిహరాలతో సూర్య అనుగ్రహం మీ సొంతం ద్రోణగిరి పర్వతంపై సంజీవని మొక్క ఎక్కడ ఉందో తెలియని హనుమంతుడు ఏకంగా తన అరచేతుల మీద సంజీవని పర్వతాన్ని పెట్టుకుని మూర్ఛబోయిన లక్ష్మణుడి వద్దకు తీసుకుని వస్తుండగా.. ఔషదులతో ఉన్న ద్రోణగిరి పర్వతాన్ని తీసుకొస్తున్న ఆంజనేయుడిని భరతుడు చూశాడు. అయితే అది చీకటి సమయం.. దీన్ని తమకు హానిచేయడానికి రాక్షసులు పర్వతం తెస్తున్నారని భావించిన భరతుడు హనుమంతునిపై బాణం సంధించాడు. అప్పుడు ద్రోణగిరి పర్వతములో సగభాగం విరిగి పెళ పెళరావంతో నేలమీద పడింది. అలా ఔషదాలతో కూడిన ద్రోణగిరి పర్వతం పడిన ప్రాంతమే నేటి అర్ధగిరి.

ఉత్తరం వైపు హనుమంతుడి విగ్రహంఈ కొండ పడిన ప్రాంతంలో ఒక గ్రామం వెలసింది. ఆ గ్రామమే అరకొండగాశా% కాలక్రమేణా అరగొండగా రూపాంతరం చెందిందని భాగవతుల కథనం. స్థలపురాణం. ఈ క్షేత్రంలో ప్రధాన దైవం హనుమంతుడు.. స్వామి ప్రసన్నాంజనేయునిగా ప్రసిద్ధి చెందారు. అయితే ఈ హనుమంతుడి ఆలయ విశిష్టత ఏమిటంటేశా% మిగతా హనుమంతుడి ఆలయముల్లో వలె కాకుండా ఇక్కడ హనుమంతుని విగ్రహం ఉత్తరంవైపు ఉంటుంది.

కోనేటినీటిలో దివ్యఔషధగుణాలుమృతసంజీవనీ ఔషధపు మొక్క ఆలయప్రాంగణంలో ఉన్న కోనేటి నీటిలో పడిందని.. అందుకనే ఈ నీటికి దివ్యఔషధగుణాలు ఉన్నాయని విశ్వాసం. అందుకనే ఈ కోనేటిని సంజీవరాయ పుష్కరిణి అని పిలుస్తారు. ఈ నీరు తాగడంతో అనేక వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుందని నమ్మకం. అందుకనే కోనేటినందలి నీటిని శరీర రుగ్మతలు తగ్గించుకోవడానికి భక్తితో స్వీకరిస్తారు. వనమూలికల ప్రభావంచే సహజంగా ఉద్భవించిన సంజీవరాయ పుష్కరిణీ తీర్థాన్ని సేవిస్తే వ్యాధులు నయమవడమే కాదు మనసులోని కోరికలు తీరతాయని నమ్మకం. అంతేకాదు ఆలయ పరిసరాల్లోని నీరు ఇతర ప్రదేశాలన్నిటిలో కంటే తియ్యగా ఉంటుంది. కొలనులోని నీరు పర్వతం నందలి వివిధ మార్గముల నుంచి అనేక ఔషదమొక్కలను తాకుతూ ప్రవహించి ఈకొలనును చేరుతుంది. ఈ కోనేటిలో నీరు చేరి వేలసంవత్సరాలు గడిచాయి.. అయినా నేటికీ మనుషులకు సంక్రమించే వ్యాధులను నయం చేయగల ఔషధ గుణాలు ఉన్నాయని నమ్మకం. టి.బి., ఆస్తమా, కీళ్లనొప్పులు సహా అనేక వ్యాధులను నయంచేసే శక్తి ఈ నీటికి ఉందని ప్రసిద్ధి. శారీరక రుగ్మతలు పోగొట్టి శరీరానికి సామర్థ్యాన్ని కలిగిస్తుంది అని నమ్మకం. ఈ పుష్కరిణిలో నీరు 40 రోజులపాటు సేవించి పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ని దర్శిస్తే అన్ని వ్యాధులు తగ్గిపోతాయని భక్తుల విశ్వాసం.

పౌర్ణమికి పత్యేక పూజలు

పౌర్ణమిరోజు ఆంజనేయుడు మరింత శక్తివంతంగా ఉంటాడని నమ్మకం. ఈ క్షణంలో ప్రతి నెలా పౌర్ణమి రోజున విశేష పూజలు, భజనలు, హరికథలతో క్షేత్రం భక్తుల సందడితో నిండిపోతుంది. పౌర్ణమిరోజున భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆంజనేయుడికి కోరిన కోర్కెలు తీర్చమని వేడుకుంటూ తమలపాకులు, తులసిదళములతో ఉన్న దండలు స్వామికి సమర్పిస్తారు.

ఆలయం దర్శన సమయం ఆలయము ఉదయం 5 గంనుంచి మధ్యాహ్నం 1-30 వరకు తిరిగి 2 గం. నుంచి 8-00 వరకు తెరచి ఉంటుంది.ఈ క్షేత్రం, పుష్కరిణీలు త్రేతాయుగం నాటివి అని పురాణాల ద్వారా తెలుస్తుంది. అయితే ఇక్కడ ఆంజనేయ స్వామివారి గుడి మాత్రం చోళరాజుల కాలంలో నిర్మించబడిందనే ఆధారాలున్నాయి. ఈ క్షేత్ర సమీపంలో ఎన్నో గుహలు కనిపిస్తాయి. ఈ గుహలలో ఎందరో యోగులూ, మహర్షులు తపస్సు చేసిన ఆనవాలు నేటికీ దర్శనం ఇస్తాయి. దక్షిణ భారతదేశంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఈ అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయం.. అతి ముఖ్యమైనదిగా పరిగణించబడుతోంది. ఈ పురాతన ఆలయంలోని స్వామివారిని దర్శించుకోవడానికి, పుష్కరణిలోని నీరు సేవించడానికి ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు తరలివస్తారు.

# మార్కెట్లు దూసుకెళ్తున్నా.. టాటా స్టాక్ భారీ పతనం.. ఏకంగా 15 శాతం డౌన్!

అమరావతి : భారత మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నప్పటికీ, తేజస్ నెట్‌వర్క్ షేర్లు ఞ4లో నికర నష్టాన్ని ప్రకటించడంతో షేర్ ధర ఇంట్రాడేలో 15 శాతానికిపైగా పతనమైంది. పెరిగిన =డణ పెట్టుబడులు, ఇతర ఛార్జీలు నష్టానికి కారణమని కంపెనీ తెలిపింది. ఫలితాలు నిరాశపర్చ డంతో ఇన్వెస్టర్లు షేర్లను విక్రయిస్తున్నారు.ఏప్రిల్ 28న (సో మవారం) దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో దూసుకెళు న్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఉదయం నుంచే జోరు మీదున్నాయి. సెన్సెక్స్ ఈ వార్త రాసే సమయంలో మధ్యాహ్నం 12.30 గంటలకు 1000 పాయింట్లకుపైగా పెరగడంతో 80 వేల 250 మార్కుపైన కొనసాగుతోంది. ఇదే సమయంలో నిఫ్టీ దాదాపు 300 పాయింట్లు పెరిగి 24,300 మార్కుపైన ఉంది. అయితే ఈ సానుకూల వాతావరణంలోనూ టాటా గ్రూప్‌నకు చెందిన టెలికాం పరికరాల తయారీ సంస్థ.. తేజస్ నెట్‌వర్క్ లిమిటెడ్ షేర్లు మాత్రం భారీగా పతనమయ్యాయి. కంపెనీ ప్రకటించిన నాలుగో త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను తీవ్రంగా నిరాశపరచడంతో షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరిగింది.నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో తేజస్ నెట్‌వర్క్ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 15 శాతం కుప్పకూలి రూ. 735.50 వద్ద కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం వార్త రాస్తున్న టైంలో మాత్రం 11 శాతానికిపైగా పతనంతో ఇది రూ. 762 లెవెల్స్‌లో




ఉంది. 6 నెలల్లో ఈ స్టాక్ ధర ఏకంగా 40 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 35 శాతం పతనమైంది. ఇక ఏడాది కాలంలో చూసినట్లయితే 31 శాతం తగ్గింది.క్యూ4 ఫలితాల్లో తేజస్ నెట్‌వర్క్ రూ. 71.8 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ రూ. 146.8 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. పరిశోధన, అభివృద్ధిలో అధిక పెట్టుబడులు, కొన్ని ఇన్వెంటరీ సహా =డణ ఖర్చుల్లో ఒకసారి ఛార్జీల కారణంగా ఈ నష్టం వాటిల్లిందని కంపెనీ తెలిపింది. అయితే జనవరి-మార్చి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 43.7 శాతం పెరిగి రూ. 1,906.9 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఆదాయం రూ. 1,326.9 కోట్లుగా ఉంది.మరోవైపు.. ఇతర రంగాలలోని షేర్ల మద్దతుతో భారతీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాల్లోని షేర్లు మంచి లాభాలను ఆర్జిస్తున్నాయి. ఐటీ రంగంలో మాత్రం కొంత అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. మొత్తానికి, భారత స్టాక్ మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఉన్నప్పటికీ, తేజస్ నెట్‌వర్క్ నిరాశపరిచిన క్యూ4 ఫలితాలు ఇన్వెస్టర్లను కలవరానికి గురిచేస్తున్నాయి. ఇతర ప్రధాన స్టాక్స్ విషయానికి వస్తే.. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర భారీగా పెరిగింది. ఒక్కరోజే దాదాపు 5 శాతం పెరగడం విశేషం. ఇంకా ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వంటి ఆర్థిక రంగ షేర్లు కూడా రాణిస్తున్నాయి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# కుప్పం, గుంటూరు, మాచర్లలో వైసీపీకి కూటమి షాకులు..!




అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ దక్కించుకున్న కుప్పం, గుంటూరు, మాచర్ల మున్సిపల్ పీఠాల్ని ఇప్పుడు కూటమి సర్కార్ కైవసం చేసుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆయా స్థానాల్లో ఉన్న మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు తప్పుకోవడమో, అవిశ్వాసంలో పదవులు కోల్పోవడమూ జరిగింది. దీంతో ఈ సీట్లను ఇవాళ ఎన్నికల ద్వారా కూటమి సర్కార్ తమ ఖాతాలో జమ చేసుకుంది.ముందుగా సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో ఇవాళ జరిగిన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో పలువురు వైసీపీ సభ్యులు టీడీపీవైపు ఫిరాయించారు. దీంతో ఐదో వార్డ్ కౌన్సిలర్ సెల్వరాజ్ కూటమి తరఫున మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. వైసీపీ నుండి నలుగురు కౌన్సిలర్లు టీడీపీ వైపు ఫిరాయించారు. దీంతో 24 మంది సభ్యులలో 14మంది మద్దతుతో పాటు ఎక్స్ ఆఫిషియో మెంబర్ మద్దతు కూడా లభించడంతో టీడీపీ సునాయాసంగా ఛైర్మన్ పీఠం దక్కించుకుంది.అటు గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కూటమి కైవసం అయింది. ఇవాళ జరిగిన మేయర్ ఎన్నికల్లో కూటమికి 34 ఓట్లు, వైసీకి 27 ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ కౌన్సిలర్ కోవెలమూడి రవీంద్ర మేయర్ గా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. దీంతో టీడీపీ సంబరాల్లో మునిగిపోయింది. గతంలో మేయర్ గా ఉన్న కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేయడంతో ఇక్కడ మేయర్ ఎన్నిక జరిగింది.మరోవైపు పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లోనూ కూటమి ఘన విజయం సాధించింది. మాచర్ల మున్సిపాలిటీలో 31 వార్డులు ఉండగా.. ఇందులో 21 మంది కౌన్సిలర్ల మద్దతుతో టీడీపీ ఛైర్మన్ పీఠం దక్కించుకుంది. టిడిపి బలపరిచిన అభ్యర్థి 27 వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ఛైర్మన్ పీఠం అధిష్టించబోతున్నారు. గతంలో మాచర్లలో ఏకపక్షంగా ఛైర్మన్ పీఠం దక్కించుకున్న వైసీపీకి ఇది గట్టి ఎదురుదెబ్బగా మారనుంది.

# పోలీసు ఉద్యోగాల నియామకం పై బిగ్ అప్డేట్ - తాజా నిర్ణయంతో..!




అమరావతి : నిరుద్యోగులకు శుభవార్త. పోలీసు శాఖలో ఖాళీల భర్తీకి రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే భర్తీ దిశ గా కసరత్తు మొదలైంది. ఈ సారి భారీ ఎత్తున నియామకాలు చేసేందుకు ప్రతిపాదనలు అందాయి. ప్రభుత్వం ఆమోదం తెలపగానే నోటిఫికేషన్ జారీ కానుంది. పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నా.. దశల వారీగా భర్తీ చేయాలని భావిస్తున్నారు. దీంతో, ముందుగా భర్తీ చేయాల్సిన పోస్టుల పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం ద్వారా భర్తీ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు.

నోటిఫికేషన్ : తెలంగాణ పోలీసు శాఖలో మరోసారి భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలకు కసరత్తు మొదలైంది. దాదాపు 12 వేల వరకు ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ప్రభుత్వం కొంతకాలంగా పోలీసుశాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు చేపడుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2007లో లుంబినీపార్కు, గోకుల్‌చాట్ వద్ద బాంబు పేలుళ్ల సంఘటన చోటు చేసుకోవడంతో పోలీసు శాఖను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఒకేసారి 35 వేల పోలీసు నియామకాలను చేపట్టాలని నిర్ణయించింది. ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయడం సాధ్యం కాకపోవటంతో విడతల వారీగా నియామకం కొనసాగుతోంది. వివిధ కారణాలతో భర్తీ ప్రక్రియ అప్పుడప్పుడు వాయిదా పడుతోంది.

కసరత్తు : కాగా, కొత్తగా మంజూరైన పోస్టుల నియామక ప్రక్రియ చివరి విడత 2022 లో పూర్తయింది. అప్పుడు రాష్ట్ర పోలీసు రిక్రూట్?మెంట్ బోర్డు 17 వేల పోస్టులను భర్తీ చేసింది. 2022లో చేపట్టిన నియామక ప్రక్రియలో ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సై, కానిస్టేబుల్స్‌కు 2024లో సీఎం రేవంత్ నియామకపత్రాలు అందించారు. ఇప్పుడు మరోసారి భారీ సంఖ్యలో పోలీసు నియమకాల భర్తీకి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం కానిస్టేబుల్, ఎస్సై స్థాయిలో దాదాపు 12 వేల వరకు ఖాళీలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సంఖ్య ప్రస్తుత సంవత్సరం పదవీ విరమణలతో ఇంకాస్త పెరిగే అవకాశముంది.

తాజా ఖాళీలతో : ఉద్యోగ విరమణ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచటంతో 2021లో పదవీ విరమణ చేయాల్సి వారు 2024 మార్చి వరకు ఆయా పదవుల్లో కొనసాగారు. 2024 ఏప్రిల్ నుంచి మళ్లీ ఉద్యోగ విరమణలు మొదలయ్యాయి. వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తే వెంటనే నియామక ప్రక్రియ చేపట్టేందుకు పోలీసు ఉన్నతాధికారులు సిద్ధంగా ఉన్నారు.

# జానారెడ్డికి సీఎం రేవంత్ కీలక బాధ్యతలు- దిగ్విజయ్ రీ ఎంట్రీ..!



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. అటు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా ప్రభుత్వం లో కసరత్తు కొనసాగుతోంది. ఇటు మంత్రివర్గం- పీసీసీ విస్తరణ పైన తుది నిర్ణయం జరగలేదు. ఈ సమయంలో అనూహ్యంగా సీనియర్ నేత జానారెడ్డికి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ కీలక మంత్రాం గం చేసారు. జానారెడ్డి అనుభవం వినియోగించుకోవాలని డిసైడ్ అయ్యారు. కొత్త బాధ్యతలు అప్పగించారు. ఈ ఎపిసోడ్ లో కాంగ్రెస్ ముఖ్య నేత దిగ్విజయ్ సింగ్ కీలక పాత్ర పోషించారు.

జానా తో రేవంత్ భేటీ : ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో కీలక మంత్రాంగం చేసారు. శాంతి చర్చల దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణ తదితర అంశాలపై జానారెడ్డితో సీఎం చర్చించారు. తాజాగా సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ తెలంగాణ నేతలు భేటీ అయ్యారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల అంశం పై జానారెడ్డి సలహాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందులో భాగంగానే శాంతి చర్చలపై సీఎం రేవంత్, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి చర్చించారు. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో సీఎం ఫోన్లో మాట్లాడారు. గతంలో ఏపీ పార్టీ ఇంచార్జీగా దిగ్విజయ్ సింగ్ ఉన్న సమయంలోనే శాంతి చర్చలు జరిగాయి.

జానా అనుభవంతో : శాంతి చర్చలు, కాల్పుల విరమణకు సంబంధించి జానా రెడ్డికి మంచి అనుభవం ఉంది. గతంలో చర్చలు జరిగిన సమయంలో జానా రెడ్డి హోంమంత్రిగా ఉన్నారు. చర్చల్లో జానారెడ్డి చాలా కీలకమైన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఈ అంశాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్ నేత సలహాలు, సూచనలు తీసుకుంటామని శాంతి చర్చల కమిటీకి సీఎం తెలిపారు. ఇందులో భాగం గానే జానారెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఈ అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఆపరేషన్ కగార్‌పై సీఎం జానారెడ్డితో పాటుగా కేశవ రావు సేవలు వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. కాగా, బీఆర్ఎస్ సభలోనూ మాజీ సీఎం కేసీఆర్ ఇదే అంశం పైన తన అభిప్రాయం వెల్లడించారు. శాంతి చర్చలు జరగాలని మావోయిస్టులు డిమాండ్ చేస్తున్నారని, శాంతి చర్చలు జరపాలని..కాల్పుల విరమణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రేవంత్ స్పందన : ఈ అంశానికి సంబంధించి పార్టీ అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నేతగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని సభలో కేసీఆర్ ప్రకటించారు. సీఎం రేవంత్ సైతం మావోయిస్టుల సమస్యను శాంతిభద్రతల అంశంగా పరిగణించడం లేదని, ఇదొక సామాజిక అంశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. మావోయి స్టులు డిమాండ్ చేస్తున్న శాంతి చర్చలు, కాల్పుల విరమణపై తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయం తీసు కున్నట్లైతే మిగిన రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా దీని ప్రభా వం పడనుంది. మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా త్వరితగితిన స్పందిస్తే శాంతి చర్చల అంశం తెరమీదకు రానుంది. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగే అవకాశం ఉండటంతో శాంతి చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇప్పుడు తమ వద్దకు వచ్చిన ప్రతిపాదనలు పార్టీ అధినాయకత్వానికి నివేదిస్తామని రేవంత్ స్పష్టం చేసారు.

# స్మితా సబర్వాల్ పై వేటు, అక్కడే ట్విస్ట్- శాంతికుమారి నెక్ట్స్..!



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాలనా పరంగా అధికార యంత్రాంగంలో ప్రక్షాళన మొదలు పెట్టింది. కీలక శాఖల బాధ్యుల్లో మార్పులు చేసింది. సీఎంఓ అధికారుల్లోనూ మార్పులు జరిగాయి. కొత్త సీఎస్ గా రామకృష్ణారావు ను నియమించారు. ఈ ఏడాది ఆగస్టు వరకు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలోకి కొందరు అధికారులను ఏరి కోరి ఎంపిక చేసుకున్నారు. తాజాగా స్మితా సబర్వాల్ కు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు ఆసక్తి కరంగా మారాయి. ఇక, ప్రస్తుత సీఎస్ పదవి విరమణ తరువాత దక్కే ప్రాధాన్యత ఏంటి.

స్మితా పై వేటు వెనుక

తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. అందులో భాగంగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌పై వేటు పడింది. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా.. మిస్ వరల్డ్ పోటీలకు సన్నాహాలు చేస్తున్న ఆమెను ప్రభుత్వం పాత స్థానానికి బదిలీ చేసింది. ఆర్థిక సంఘం(ఫైనాన్స్ కమిషన్) సభ్య కార్యదర్శిగా నియమించింది. స్మితా పైన తీసుకున్న నిర్ణయం వెనుక అనేక ఆసక్తి కర అంశాలు చర్చలోకి వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఆమె సర్కారుకు వ్యతిరేకంగా పోస్టు చేయడం వివాదాస్పదంగా మారింది. ఆ వ్యవహారంలో వివరణ ఇవ్వాలంటూ గచ్చిబౌలి పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు.

ప్రభుత్వ తాజా నిర్ణయం

అప్పటి నుంచే స్మిత బదిలీ తప్పనిసరి అనే ప్రచారం జరిగింది. తాజా నిర్ణయంతో సర్కారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీల బాధ్యత నుంచి స్మితా సబర్వాల్ ను తప్పించారు. ప్రభుత్వంలో కీలక అధికారిగా ఉంటూ కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రె స్ ప్రభుత్వానికి స్మితా సబర్వాల్ గట్టి కౌంటర్ ఇచ్చారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా, చట్టం అంద రికీ సమానమా..ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా అంటూ స్మిత ప్రశ్నించిన తీరు సంచలనంగా మారింది.

సీఎంఓలో మార్పులు

ఇక, ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయను న్నారు. ఆ స్థానంలో కొత్తగా రామకృష్ణారావు ను నియమించారు. అయితే.. శాంతి కుమారికి పదవీ విరమణ తరువాత ఆర్టీఐ చీఫ్ కమీషనర్ గా నియమిస్తారని భావించారు. తాజాగా చంద్రశేఖర రెడ్డి పేరు ఈ పదవి కోసం పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు సీఎంలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రత్యేకంగా పరిశ్రమల పెట్టుబడుల సెల్‌ను ఏర్పాటు చేసి, జయేశ్ రంజన్‌ను సీఈవోగా నియమించారు. ముఖ్యమంత్రికి కార్యదర్శులుగా, పలు శాఖల బాధ్యతలను పర్యవేక్షిస్తున్న అధికారులు బదిలీపై వెళ్లనున్నారు. ఈ రోజు లేదా రేపు సీఎంఓలోనూ మార్పులు - చేర్పులతో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం కనిపిస్తోంది.

# మద్యం ధరల పై పునరాలోచన - ఒకే రేటు, ఇక బార్లలోనూ..!



అమరావతి : ఏపీలో మద్యం అమ్మకాల విషయంలో ఎక్సైజ్ శాఖ కొత్త ప్రతిపాదనలు చేసింది. నూతన బార్ పాలసీపై కసరత్తు మొదలు పెట్టింది. గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన విధానాల్లో మార్పులు సూచిస్తోంది. ఆగస్టుతో ముగియనున్న లైసెన్సుల గడువు ముగియనుంది. ఈ సారి ఫీజులు తగ్గించే యోచన చేస్తోంది. ఆదాయ నష్టం, అక్రమాల్లేని పాలసీ దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తూనే.. కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచుతోంది. అందులో భాగంగా మద్యం ధరల పైన పునరాలో చన చేస్తున్నట్లు తెలుస్తోంది.

నూతన పాలసీ : నూతన బార్ పాలసీపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. పొరపాట్లు లేకుండా పక్కాగా అమలు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా పలు ప్రతిపాదనలపై అధ్యయనం చేస్తోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం 2022లో వేలం నిర్వహించి బార్లు కేటాయించే విధానం తీసుకొచ్చింది. దాని గడువు ఈ ఏడాది ఆగస్టుతో ముగుస్తుంది. అప్పట్లో రూ.50 లక్షలు, రూ.35 లక్షలు, రూ.15 లక్షలతో మూడు శ్లాబులతో బార్ పాలసీ ప్రకటించి.. వేలం నిర్వహించి అత్యధిక ధరకు పాడిన వారికి కేటాయించారు. అంతకుముందు దాదాపు రెండు దశాబ్దాలుగా బార్లను రెన్యువల్ చేస్తూ వచ్చారు. దీంతో ప్రభుత్వాలు మారినా లైసెన్సీలు వారే ఉంటూ వచ్చారు. 2022లో వేలం ద్వారా కొత్త లైసెన్సీలను ఎంపిక చేసింది.

ధరల విషయంలో : పలువురు అతి భారీ ధరకు వేలం పాడి బార్లు దక్కించుకున్నారు. రూ.15 లక్షల కనీస ధర ఉన్న బార్‌ను రూ.70 లక్షల వరకు.. రూ.35 లక్షల బార్‌ను రూ.కోటికి పైగా పాడి వేలంలో దక్కించుకు న్నారు. కానీ అంతంత ఎక్కువ ఫీజులతో వ్యాపారంలో నష్టం రావడంతో అనేక మంది మధ్యలోనే లైసెన్సులు వదిలేసుకున్నారు. ఫలితంగా రాష్ట్రంలో ప్రస్తుతం 53 బార్లు ఖాళీగా మిగిలిపో యాయి. దీంతో, బార్లకు కొత్తగా లైసెన్సులు జారీచేయాలా.. ఇప్పుడున్న వారికే రెన్యువల్ చేయాలా అనేదానిపై ఆలోచన చేస్తోంది. బార్లకు మళ్లీ కొత్తగా లైసెన్సుల కేటాయింపు అంటే వ్యాపారులు ఎక్కువ మంది ముందుకు రాకపోవచ్చనే వాదన వినిపిస్తోంది. ఒకవేళ కొత్త లైసెన్సులు ఇవ్వాల న్న నిర్ణయం తీసుకుంటే.. ఈసారి ఎక్కువ కాలానికి లైసెన్సులు మంజూరు చేయాలనే ప్రతి పాదన కూడా వచ్చినట్లు తెలిసింది. రెన్యువల్ కాకుండా కొత్త లైసెన్సులు జారీచేయాలనుకుంటే లాటరీ లేదా వేలంలో కేటాయించాల్సి ఉంటుంది.

ధరలపై తాజా ఆలోచన : ఇప్పుడు ప్రైవేటు షాపులు రావడంతో వ్యాపారం ఎక్కువ లాభసాటిగా ఉండకపోవచ్చనే అభిప్రాయం బార్ల వ్యాపారుల్లో ఉంది. అందుకే ఈసారి లైసెన్సు ఫీజులు కూడా తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక, మద్యం షాపులు, బార్లకు ఎక్సైజ్ శాఖే మద్యం సరఫరా చేస్తుంది. అయితే షాపులతో పోలిస్తే బార్లకు 10 శాతం అదనపు ధరకు విక్రయిస్తుంది. బార్లు, షాపులకు ఒకే ధరకు మద్యం అమ్మాలని మద్యం వ్యాపారులు చాలాకాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల బార్ వ్యాపారులు షాపుల నుంచి మద్యం తీసుకొచ్చి అక్రమంగా విక్రయిస్తున్నారు. వీటిని అరికట్టాలంటే షాపులు, బార్లకు సరఫరా చేసే మద్యం ధరలు ఒకేలా ఉంచడం మేలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనల పైన మరింతగా కసరత్తు తరువాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# Telangana CM Revanth Reddy Meets K. Jana Reddy to Discuss Naxal Issues and Peace Talks

Telangana Chief Minister A. Revanth Reddy made a significant step on Monday by visiting former Minister K. Jana Reddy's home to address the ongoing Operation Kagar and the larger Naxal issue. Following a recent call by the Peace Talks Committee, the Chief Minister was requested to take the lead in mediating peace negotiations between Maoist organizations and the Union Government.Distinguished members of the Peace Talks Committee, including Durga Prasad, Professor Haragopal, Professor Anwar Khan, and Convenor Justice Chandrakumar, met with Chief Minister Reddy on Sunday at his home in Jubilee Hills. The committee presented a memorandum at this meeting asking the chief minister to push for a ceasefire at Karregutta, which is located on the Telangana-Chhattisgarh border and has seen a spike in military activity in recent weeks. In an effort to end the current war, they also demanded that the Chief Minister start peace negotiations with Maoist groups.Chief Minister Reddy responded by emphasizing that the government does not only see the Naxal issue as a law and order issue, but also as a social issue. In addition to stating his intention to confer with K. Jana Reddy, a senior leader with prior experience mediating peace negotiations with Maoists, he emphasized the significance of tackling the underlying causes of Naxalism, including as socioeconomic problems. Additionally, the Chief Minister said that the issue would be further reviewed at the next State Cabinet meeting.It is anticipated that former Minister K. Jana Reddy, who has been instrumental in peace talks in the past, will provide insightful advice on how to handle the current crisis. His background may help close the divide between Maoist organizations and the state and national administrations, opening the door for possible peace negotiations.With an emphasis on addressing underlying socioeconomic causes, this effort is a proactive step by the Telangana administration to address the Naxal issue through conversation. It is anticipated that the Chief Minister's talks with K. Jana Reddy will be crucial in determining the state's future approach to handling the Maoist threat.

## PM Modi On Mann Ki Baat: Pahalgam Attack Reflects Terrorists' Desperation, Vows Justice For Victims' Kin



Prime Minister Narendra Modi discussed the April 22 terror assault in Pahalgam in his Sunday Mann Ki Baat radio speech, promising the relatives of the slain that justice will be done. He underlined that the incident showed how uneasy terrorists were about the calm that had returned to Jammu and Kashmir and that their ultimate goal was to cause instability in the area.In his Sunday Mann Ki Baat radio address, Prime Minister Narendra Modi spoke about the April 22 terror attack in Pahalgam and assured the families of the victims that justice will be served. He emphasized that the act demonstrated the terrorists' uneasiness with the peace that had returned to Jammu and Kashmir and that their ultimate objective was to sow discord in the region."I once again assure you that justice will be delivered," Prime Minister Modi said to the relatives of the victims. He expressed his own grief, saying that the incident caused him "deep agony in my heart" and that all Indians had a great deal of sympathy for the families of the victims.He also urged people to come together and fortify their commitment in the battle against terrorism, acknowledging the overwhelming rage felt by the populace across. "Together, we will face this challenge and emerge stronger," he said.Modi also emphasized the need of peace returning to Kashmir, where democracy was growing stronger, schools and colleges were blossoming, and tourism was booming. He claimed that the terrorist act was a reflection of the annoyance of those who support terrorism and violence, particularly during a period when the area was developing and giving its citizens new chances.However, Modi also honored K. Kasturirangan, the late scientist and former head of ISRO, who died on Friday. He recognized Kasturirangan's dedicated service to the nation and commended his enormous contribution to nation-building.

## Rafale Marine Deal: India and France Strengthen Naval Forces with Rs 63,000 Crore Agreement



On Monday, India and France are expected to complete a major defence agreement worth Rs 63,000 crore, which will include the purchase of 26 Rafale Marine planes to strengthen the nation's naval capabilities, particularly for use aboard the INS Vikrant. The goal of the agreement is to replace the poorly performing MiG-29K aircraft, which have had maintenance and operational issues.Representatives from the French Embassy and the Indian Defence Ministry will attend the official signing ceremony in New Delhi. The French and Indian defence ministers are likely to attend virtually, while India's defence secretary, Rajesh Kumar Singh, is slated to represent the country.

Rafale Marine Deal

India's naval aviation is expected to be strengthened with the purchase of the 26 Rafale Marine planes, especially for use on the recently commissioned INS Vikrant. The Rafale M planes are a crucial temporary fix because the nation's aircraft carriers, which house the current MiG-29K fleet, have been having maintenance problems. These aircraft will be integrated into the air wing of INS Vikrant, a vital component of India's naval strategy, after being particularly modified to satisfy Indian operational requirements.This agreement follows India's 2016 separate agreement to purchase 36 Rafale aircraft for the Indian Air Force. With the new agreement, India would have 62 Rafale fighters overall, strengthening its fleet of cutting-edge 4.5-generation fighter jets. After the agreement is signed, the French minister is scheduled to land in India on Sunday night and leave late on Monday.This purchase represents a significant turning point in India's attempts to update its armed forces, especially its naval aviation, in response to the region's escalating security threats.

## India Bans 16 Pakistani YouTube Channels For Spreading Misinformation After Pahalgam Terror Attack



India has banned 16 Pakistani YouTube channels that were disseminating communally sensitive material in the aftermath of the Pahalgam attack, according to government sources.The decision was made following recommendations from the Ministry of Home Affairs, just days after 26 individuals lost their lives in a terror attack in Pahalgam, Jammu and Kashmir.The blocked platforms include the YouTube channels of major news organisations such as Geo News, Dawn, Raftar, Bol News, ARY News, Samaa TV, and Suno News. Additionally, the YouTube accounts of notable journalists including Muneeb Farooq, Umar Cheema, Asma Shirazi, and Irshad Bhatti were also banned.Other affected channels include Uzair Cricket, The Pakistan Reference, Razi Naama, and Samaa Sports.Collectively, these channels had amassed 63 million subscribers. Government sources stated that the banned channels were circulating provocative and communally charged content, as well as false narratives and misinformation aimed at India, its armed forces, and security agencies.This action comes at a time of heightened tensions between the two countries following the tragedy in Pahalgam, where terrorists brutally murdered 26 people.The attack took place in Baisaran meadow, near the renowned tourist destination of Pahalgam in Jammu and Kashmir. It is considered one of the deadliest assaults in the region since the 2019 Pulwama attack, which killed 40 personnel from the Central Reserve Police Force (CRPF).Teams from the National Investigation Agency (NIA), present at the Pahalgam attack site since 23 April, have intensified efforts to gather evidence.The investigation is being overseen by senior officers including an Inspector General, Deputy Inspector General, and Superintendent of Police from the counter-terrorism agency, who are questioning eyewitnesses to the 22 April incident.Meanwhile, the Indian Army remains on high alert and has launched multiple search operations to neutralise the terrorists involved.The attack has triggered widespread outrage across India, with citizens demanding tougher measures against Pakistan in response to the Pahalgam tragedy.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Finally, Some Positive News For Indian Students In USA!




It is already known that the Donald Trump administration in the United States has been creating a very problematic and drenching situation for Indian students there. The kind of restrictions that are being placed on visa issuance and also revenue streams is creating panic amongst the Indian student community.However, amidst all the bad things that have been happening for the Indian and also international student community, there is some sort of a positive update now.The U.S. Immigration and Customs Enforcement (ICE) has reversed its decision to terminate the legal status of over 1,200 international students. Earlier, ICE had deactivated student records in the SEVIS system, often without informing students or universities, leaving many at risk of deportation for minor or dismissed charges.After facing heavy backlash, legal challenges, and emergency court orders from 23 states, ICE announced it would restore the affected students' active status and temporarily halt terminations based on National Crime Information Center (NCIC) alerts alone.The U.S. Departm ent of Justice confirmed that ICE is now working on new policies to ensure clearer, fairer processes for future SEVIS record changes. While the reversal has brought major relief to thousands of students, especially from countries like India, concerns remain about visa revocations and overall protection for international students studying in the U.S.

# Shocking statement from Pahalgam terrorist family?



The hugely in famous and inhumane act of terrorism that happened in the Pahalgam area of Jammu Kashmir, which claimed the lives of 27 Indian civilians is being rued by the Indian population.However, the latest statement that was issued by the family of a terrorist who was involved in this Pahalgam shooting incident is now becoming a topic of discussion.One of the militants killed was identified as a local youth, Sameer Ahmed. His family, however, defended him, claiming he was a “mujahideen” fighting for a cause, not a terrorist.As a shocking acid may sound, Sameer's sister, speaking to the media, said he had chosen his path knowingly and they stood by his beliefs. She criticized the government, accusing it of pushing many young people towards militancy through constant harassment and injustice. Officials, meanwhile, confirmed that Sameer had been involved in multiple terror activities and was on their radar for months. They asserted that strict action would continue against all militant groups in the region. The incident has once again highlighted the deep-rooted tensions in Kashmir, where personal tragedies and political conflict often intersect, blurring the lines between personal loyalty, ideology, and national security. Meanwhile, the government of India and the Indian Army have made it very clear that everyone who is associated with this incident will have to face serious consequences henceforth.

# Pressure on Pakistani origin singer in India: What he said?



It is already known that the Bollywood industry had imposed a ban on Pakistani actors working in Hindi cinema in India. This is due to the problematic relationships and lack of diplomacy between the two countries and their governing bodies.Incidentally, the situation is particularly detrimental now after the Pahalgam terror attack attacks, and this has now resulted in indirect pressure on a Bollywood singer named Adnan Sami.Adnan Sami recently responded sharply to comments made by a former Pakistani minister. Criticizing the Pakistani government system, Adnan stated that he would soon reveal the injustices he personally faced there. In a note shared on Instagram, he clarified that he harbors no hatred toward the people of Pakistan but has strong objections to the treatment he received from its authorities.Adnan Sami, originally from Pakistan, acquired Indian citizenship in 2016. In 2020, he was honored with the prestigious Padma Shri award by the Indian government for his contributions to the field of music.His recent comments against Pakistan's governance have sparked wide discussions across social media platforms, with many eagerly anticipating the details he has promised to disclose.The singer's bold stance has drawn significant attention, particularly given his personal journey of shifting allegiance from Pakistan to India.Though Adnan Sami is primarily from Pakistan, and his ancestral roots are from this country, he primarily operates from India. He even took Indian citizenship back in 2016 itself and consider himself as a fully Indian citizen.

# Trump's Confusing Statement On India-Pakistan Situation



It is already known that India and Pakistan are in a very problematic situation now with regard to diplomatic relations and also the border security. This is predominantly due to the fact that the Pakistani interference in social security factors in India.The recent Pahalgam terrorist incident which claimed the lives of 27 innocent Indians is driving this bilateral warring situation that much more.In this context, the latest statement from the President of United States, Donald Trump is becoming a topic of discussion as he has somehow managed to confuse everyone with his inconclusive comment on this matter.When Media asked Trump to comment on the prevailing situation between India and America, he stated that this is more or less or normalcy between the two countries.“I am very close to India and I'm very close to Pakistan, and they've had that fight for a thousand years in Kashmir. Kashmir has been going on for a thousand years, probably longer than that. That was a bad one (terrorist attack). There have been tensions on that border for 1,500 years.It's been the same, but I am sure they'll figure it out one way or the other. I know both leaders. There's great tension between Pakistan and India, but there always has been." Trump stated.Trump did not pick any sites in this argument as he kept his statement on the prevailing situation between the two countries, very generic and inconceivable.

# Blockbuster Director Arrested 2 Weeks After Release!



These days we have been witnessing several Malayalam directors and actors who are getting arrested and drug related cases. We have another addition of another talented Malayalam film maker now.Director Khalid Rahman, who recently tasted success with his Malayalam film Alipuzha Jinkhana, has found himself in serious trouble. Just days after the movie's release, Rahman was arrested in Kochi during a late-night police raid.Around 2 AM on April 26, 2025, authorities raided an apartment near the Gosree Bridge, which belongs to noted cinematographer Sameer Thahir. During the operation, police recovered 1.6 grams of hybrid marijuana. Along with Khalid Rahman, director Ashraf Hamza and another individual, Shalif Mohammed, were also taken into custody.The incident has sent shockwaves through the Malayalam film industry, as both Rahman and Hamza are well-regarded names. As per reports, the police acted on specific information about drug use at the location.Though the seized quantity is considered small, under the Narcotic Drugs and Psychotropic Substances (NDPS) Act, possession of even small amounts can lead to legal consequences. Further investigation into the case is ongoing.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# ఆ ఒక్కడి వల్లే గెలవలేదు: రజత్ పటీదార్



ఏ ఒక్కడి మీద ఆధారపడకుండా.. సమష్టి ప్రదర్శనతోనే వరుస విజయాలు సాధిస్తున్నామని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ్మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన ఆర్‌సీబీ.. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్, బ్యాటింగ్ చేశామని చెప్పాడు.'ఇది ఏ ఒక్కరి విజయమో కాదు. సమష్టి విజయం. బౌలర్లు తమ ప్రణాళికలను అద్భుతంగా అమలు చేశారు. నేను ముందుగా చెప్పినట్లు మేం ఏ వేదికగా ఆడుతున్నామని చూడటం లేదు. మెరుగైన క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తున్నాం. ఛేజింగ్ చేస్తే వికెట్‌పై స్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ మ్యాచ్‌లో ప్రణాళికలకు తగ్గట్లే మా బౌలింగ్, బ్యాటింగ్ సాగింది.ఇది సునాయసంగా ఛేధించాల్సిన లక్ష్యం. బౌలర్లు అసాధారణ ప్రదర్శన చేశారు. ఈ గెలుపు క్రెడిట్ వారిదే. ఛేజింగ్‌లో మేం స్పష్టమైన ప్రణాళికతో బరిలోకి దిగాం. ఆర్‌సీబీ వంటి జట్టుకు నాయకత్వం వహించడం గొప్ప అనుభూతినిస్తోంది. ఈ జట్టులో గొప్ప ఆటగాళ్లు ఉన్నారు. వారి నుంచి నేర్చుకునేందుకు ఇది నాకు మంచి అవకాశం.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(41), ట్రిస్టన్ స్టబ్స్(34) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(3/33) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/36) రెండు వికెట్లు పడగొట్టాడు. యశ్ దయాల్, కృనాల్ పాండ్యాకు చెరో వికెట్ దక్కింది.అనంతరం ఆర్‌సీబీ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 165 పరుగులు చేసి గెలుపొందింది. కృనాల్ పాండ్యా(73 నాటౌట్), విరాట్ కోహ్లీ(51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా.. చమీర ఒక వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఆర్‌సీబీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది.

# టీ20 అంటే దంచి కొట్టుడే కాదు: విరాట్ కోహ్లీ

టీ20 క్రికెట్ అంటే దంచికొట్టుడే కాదని, పరిస్థితులకు తగ్గట్లు ఆడటం కూడా కీలకమేనని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్నాడు. భాగస్వామ్యాలు ముఖ్యమనే విషయాన్ని బ్యాటర్లు మర్చిపోతున్నారని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుస మ్యాచ్‌ల్లో రాణిస్తూ.. ఆర్‌సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ.. కృనాల్ పాండ్యాతో కలిసి 119 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన విరాట్ కోహ్లీ.. ఫార్మాట్ ఏదైనా పరిస్థితులకు తగ్గట్లు ఆడటం ఎంత కీలకమో వివరించాడు.'పిచ్ పరంగా ఇది మాకు గొప్ప విజయం. గతంతో పోలిస్తే ఈ వికెట్ చాలా భిన్నంగా ఉంది. ఛేజింగ్‌లో నేనెప్పుడూ డగౌట్‌వైపు చూస్తూ ఉంటాను. మేం సరైన మార్గంలోనే ఉన్నామా? నా బాధ్యతను నేను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నానా? లేదా? అని పరిశీలించుకుంటా. ఈ రోజు కృనాల్‌ది. అతని నుంచి ఇలాంటి ఇన్నింగ్స్ కోసం మేం వేచి చూస్తున్నాం. ఏ బౌలర్లను టార్గెట్ చేయాలనేది చర్చించుకొని ఆడాం. ఇన్నింగ్స్‌ను నిలకడగా ముందుకు తీసుకెళ్లేందుకు సింగిల్స్, డబుల్స్‌ను తీయడంతో పాటు వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాను. కృనాల్, నేను మంచి అవగాహనతో బ్యాటింగ్ చేశాం. నన్ను నెమ్మదిగా ఆడామని, తాను ఛాన్స్ తీసుకుంటానని కృనాల్ చెప్పాడు.ఈ ఏడాది గుడ్డిగా బ్యాట్ ఊపుతానంటే కుదురదు. పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ చేయాల్సిందే. ఈ మధ్య ఆటగాళు ్ల భాగస్వామ్యాల ప్రాముఖ్యతను మర్చిపోతున్నారు. బలమైన పార్ట్‌నర్‌షిప్ ఉన్నప్పుడే.. బౌలర్లపై ఆధిపత్యం చలాయించగలమనే విషయాన్ని గుర్తించాలి. మా బ్యాటింగ్ విభాగంలో మంచి కమ్యూనికేషన్ ఉండటంతోనే 10 మ్యాచ్‌ల్లో 7 గెలిచాం. మెరుగైన స్థితిలో నిలిచాం. మాకు బ్యాకప్‌గా రొమారియో, టీమ్ డేవిడ్‌లతో కూడిన బ్యాటింగ్ పవర్ ఉంది. వారి ఫైర్ పవర్ జట్టుకు ఉపయోగపడుతోంది. హజెల్ వుడ్, భువనేశ్వర్ కుమార్ వరల్డ్ క్లాస్ బౌలర్లు. అందుకే హజెల్ వుడ్‌కు పర్పుల్ క్యాప్ దక్కింది. కృనాల్ సైతం అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. సుయాశ్ శర్మను కూడా మెచ్చుకోవాల్సిందే. అతను వికెట్లు తీయకున్నా.. తన బౌలింగ్‌తో తీవ్ర ప్రభావం చూపుతున్నాడు.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు.

# అమ్మమ్మ చీరలో అందాల పూజా



తమిళ్ మూవీ 'ముగమూడి'తో 2012లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. ఆ సినిమా నిరాశపరచిన నటిగా గుర్తింపు తెచ్చి పెట్టింది. తెలుగులో ఈమె 2014లో ఒక లైలా కోసం, ముకుందా సినిమాల్లో నటించింది. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ విజయాలను అందుకోవడంలో విఫలం అయ్యాయి. అయినా కూడా నిరాశ పడకుండా సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంది. 2010 మిస్ యూనివర్స్ ఇండియా అందాల పోటీల్లో రెండవ రన్నరప్‌గా నిలవడంతో సినిమా ఇండస్ట్రీలో మంచి ఆఫర్లు దక్కాయి. తెలుగులో ఈమె అత్యధిక యంగ్ స్టార్ హీరోలతో సనిమాలు చేసిన ఘనత దక్కించుకుంది.ఈమధ్య కాలంలో టాలీవుడ్‌లో పూజా హెగ్డేకి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. ఒకానొక సమయంలో ఈమె చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. ఏడాది గ్యాప్ తర్వాత కోలీవుడ్‌లో బిజీ అయింది. ప్రస్తుతం ఈమె హిందీతో పాటు, తమిళ్ సినిమా ఇండస్ట్రీలో వరుస సినిమాలు చేస్తోంది. ఈమె నటించిన తాజా చిత్రం 'రెట్రో' విడుదలకు సిద్ధం అయింది. తమిళ్ స్టార్ హీరో సూర్య నటించిన రెట్రో సినిమాను మే 1న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. రెట్రో సినిమా ప్రమోషన్‌లో భాగంగా రెట్రో లుక్‌తో పూజా హెగ్డే అలరిస్తోంది. ఇటీవల పూజా హెగ్డే ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షించాయి. చీర కట్టులో పూజా హెగ్డే లుక్‌కి మంచి రెస్పాన్స్ దక్కింది.70 ఏళ్ల క్రితం చీర అంటూ తన అమ్మమ్మ చీరను పూజా హెగ్డే కట్టుకుని ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. ఈ మధ్య కాలంలో వింటేజ్ లుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అందుకే పూజా హెగ్డే కూడా తన అందమైన వింటేజ్ లుక్‌ను షేర్ చేసింది. తన అమ్మమ్మ చీరును ధరించడంతో పాటు, ఈతరం అమ్మాయిల మాధిరిగా స్టైలిష్ మేకోవర్‌తో సింపుల్ హెయిర్ స్టైల్‌తో చూపు తిప్పుకోనివ్వకుండా అందంగా ఉంది. చీర కట్టుకు తగ్గట్లుగా సిగ్గ పడుతూ, అందంగా పూజా హెగ్డే ఈ ఫోటోల్లో కనిపిస్తుంది. అందమైన పాత చీరకు తోడు, విభిన్నమైన బ్లౌజ్‌ను పూజా హెగ్డే ధరించడం ద్వారా అందరి చూపు తన వైపు తిప్పుకుంది. ఇంత అందంగా ఉన్న పూజా హెగ్డే టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.టాలీవుడ్‌లో అల్లు అర్జున్‌తో కలిసి నటించిన డీజే, అల వైకుంఠపురంలో సినిమాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న ఈమె ఎన్టీఆర్‌తో అరవింద సమేత సినిమలో నటించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈమె రెట్రో సినిమాతో పాటు రజనీకాంత్ నటించిన కూలీ సినిమాలోని ఐటెం సాంగ్‌తో కనిపించబోతుంది. ఇక విజయ్ హీరోగా నటిస్తున్న చివరి మూవీ జన నాయగన్ లోనూ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. రాఘవ లారెన్స్ దర్శకత్వంలో రూపొందుతున్న కాంచన ఫ్రాంచైజీ మూవీ కాంచన 4లో పూజా హెగ్డే నటిస్తోంది. నాలుగు తమిళ్ సినిమాలు, ఒక హిందీ సినిమా చేస్తున్న ఈమె త్వరలోనే తెలుగులోనూ రీ ఎంట్రీ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# రెమ్యూనరేషన్‌తో స్పెషల్ సాంగ్స్ మరింత స్పెషల్



ఇండియన్ సినిమాలో డ్యాన్స్ నెంబర్లు ఎప్పటినుంచో భాగమైన విషయం తెలిసిందే. అయితే ఈ సాంగ్స్ ను ఎప్పుడైతే హీరోయిన్లు చేయడం మొదలుపెట్టారో అప్పట్నుంచి వాటికి డిమాండ్ బాగా పెరిగిపోయింది. హీరోయిన్లు ట్రాక్ లోకి రావడంతో ఈ సాంగ్స్ ను స్పెషల్ సాంగ్స్ అని పిలుస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ సాంగ్స్ సినిమాల విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఒక సినిమాను మించి మరో సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం ఖర్చు పెడుతూ మేకర్స్ ఆ సాంగ్ ను మరింత స్పెషల్ చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ఆ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుని వారితో ఆ స్పెషల్ సాంగ్ ను చేయించి వారికి భారీ రెమ్యూనరేషన్ ను ముట్టజెప్పుతున్నారు. డ్యాన్స్ తో సంబంధం లేకుండా వారి మార్కెట్, క్రేజ్ ను క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో నిర్మాతలు సదరు హీరోయిన్లకు ఎంత అడిగితే అంత ఇస్తూ వస్తున్నారు.నోరా ఫతేహి లాంటి బాలీవుడ్ డ్యాన్సర్లు ఒక్కో సాంగ్ చేయడానికి రూ.2 కోట్లు ఛార్జ్ చేస్తుండగా, సన్నీ లియోన్ కూడా అంతే తీసుకుంటున్నట్టు సమాచారం. కెవ్వు కేక సాంగ్ లో కాలు కదిపిన మలైకా అరోరా ఖాన్ రూ. 50 లక్షల నుంచి రూ.1 వరకు తీసుకుందన్నారు. బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ స్పెషల్ సాంగ్ లో కనిపించాలంటే రూ. 1.5 కోట్లు ఇవ్వాల్సిందే.కత్రీనా కైఫ్ ఒక్కో సాంగ్ కు రూ. 2 కోట్లు తీసకుంటే, స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అయిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ మాత్రం రూ.3 కోట్లు తీసుకుంటుంది. ఊర్వశీ రౌతెలా కూడా రూ. 3 కోట్లు ఛార్జ్ చేస్తుందని, దబిడి దిబిడి సాంగ్ తర్వాత తన డిమాండ్ ఇంకా పెరిగిందని అంటున్నారు. అయితే ఇప్పుడు ఈ స్పెషల్ సాంగ్స్ చేస్తున్న వారిలో సమంత, తమన్నాటాప్ లో ఉన్నారు.పుష్ప సినిమాలో స్పెషల్ సాంగ్ అయిన ఊ అంటావా సాంగ్ కు సమంత ఏకంగా హీరోయిన్ రష్మిక కంటే ఎక్కువగా రెమ్యూనరేషన్ తీసుకుంది. రష్మిక పుష్ప కోసం రూ. 2 కోట్లు తీసుకుంటే సమంత మాత్రం ఆ ఒక్క సాంగ్ కోసం రూ.5 కోట్లు తీసుకుందట. ఇక తమన్నా రీసెంట్ టైమ్స్ లో ఐటెం సాంగ్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. స్వింగ్ జర సాంగ్ తో మొదలుపెట్టిన తమన్నా తర్వాత అప్పుడప్పుడు స్పెషల్ సాంగ్స్ లో మెరుస్తూ వచ్చింది. జైలర్ సినిమాలో కావాలయ్యా సాంగ్ తో తన క్రేజ్ ను విపరీతంగా పెంచుకున్న తమన్నా ఆ తర్వాత స్త్రీ2లో కనిపించి అందరినీ మరోసారి అలరించింది. తాజాగా రైడ్2 లో కూడా తమన్నా ఓ స్పెషల్ సాంగ్ చేసింది. ఆ సాంగ్ కోసం మిల్క్ బ్యూటీ ఏకంగా రూ.5 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకుని వార్తల్లోకెక్కింది.

# రకుల్ సొగసు చూడ తరమా..!

రకుల్ ప్రీత్ సింగ్ మళ్లీ బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోలకు సైతం డేట్లు ఇవ్వలేనంత బిజీగా సినిమాలు చేసిన విషయం తెల్సిందే. ఈమె కోసం నెలల తరబడి వెయిట్ చేసిన హీరోలు కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు అంటే అతిశయోక్తి లేదు. అలాంటి స్టార్‌డం దక్కించుకున్న రకుల్ ప్రీత్ సింగ్ తక్కువ సమయంలోనే టాలీవుడ్‌కి దూరం అయింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గడంతో బాలీవుడ్‌లో ప్రయత్నాలు చేసింది. అయితే బాలీవుడ్‌లో వరుసగా ఆఫర్లు దక్కినా లక్ కలిసి రాకపోవడంతో అక్కడ కూడా ప్రస్తుతం పెద్దగా ఆఫర్లు లేవు. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె జోరు తగ్గడం లేదు.ప్రస్తుతం బాలీవుడ్‌లో ఈమె దే దే ప్యార్ దే 2 సినిమాలో నటిస్తోంది. 2019లో వచ్చిన దే దే ప్యార్ దే సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో సీక్వెల్‌పై అంచనాలు ఉన్నాయి. మొదటి పార్ట్‌లో రకుల్ ప్రీత్ సింగ్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. అంతే కాకుండా రకుల్ అందాన్ని చూపించేందుకు కూడా స్కోప్ దక్కింది. ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్‌కి పెద్దగా క్రేజ్ లేదు. అయినా కూడా రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూనే ఉంటాయి. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈమె సొంతం అంటూ ఉంటారు. అందుకే ఈమెను అత్యధికులు అభిమానిస్తూ ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు ఏకంగా 2.5 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్న విషయం తెల్సిందే.తాజాగా ఈమె %ు% సిటీ షోస్టాపర్స్ అనే డిజిటల్ మ్యాగజైన్ కోసం ఫోటో షూట్ ఇచ్చింది. ఆ ఫోటో షూట్‌లో ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రకుల్ సొగసు చూడ తరమా అన్నట్లుగా ఈ పోటోలు ఉన్నాయి. అందమైన రకుల్ ప్రీత్ సింగ్ అంతకు మించిన అందమైన ఔట్ ఫిట్ ధరించి, ఒక పెయిటింగ్ మాదిరిగా ఫోజ్ ఇస్తే ఎలా ఉంటుందో అలాగే ఈ ఫోటోలో ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇంతటి అందగత్తెకు టాలీవుడ్‌లో రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ పలువురు సోషల్ మీడియా ద్వారా అసహనం వ్యక్తం చేస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ అందాల ఆరబోత కెరీర్ ఆరంభంతో పోల్చితే ఏమాత్రం తగ్గలేదని కూడా కొందరు అభిమానులు కామెంట్ చేస్తున్నారు.టాలీవుడ్‌లో 2011లో కేరటం సినిమాతో అడుగు పెట్టిన రకుల్ ప్రీత్ సింగ్‌కి 2013లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌తో మంచి గుర్తింపు లభించింది. సందీప్ కిషన్ హీరోగా నటించిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో రకుల్ ప్రీత్ సింగ్ క్రేజ్ అమాతం పెరిగింది. టాలీవుడ్‌లో మహేష్ బాబు, ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్, నాగ చైతన్య, రవితేజ, రామ్, మంచు మనోజ్, గోపీచంద్ వంటి స్టార్స్‌తో సినిమాల్లో నటించింది. కోలీవుడ్‌లోనూ ఈమె పలువురు స్టార్ హీరోలకు జోడీగా నటించి మెప్పించింది. అందం విషయంలో ఏమాత్రం తగ్గని ఈ అమ్మడు ముందు ముందు మళ్లీ ఈ అమ్మడు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM